www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 105 శనివారం, ఆగస్టు 29, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## ముఖ్యమంత్రికి రాఖీలు కట్టిన
# మహిళా మంత్రులు

**వివాదాల తరవాత తొలిసారి సిఎం ఇంటికి కొండా సురేఖ**

**సిఎంకు ఆడబిడ్డల ఆశీర్వాదాలు ఉండాలని వ్యాఖ్య**

**సిఎంకు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు, మహిళా కానిస్టేబుల్స్**







**హైదరాబాద్,ఆగస్టు28 :** రక్షా బంధన్ సందర్భంగా అపూర్వ సన్నివేశం ఆవిష్కృతం అయ్యింది. మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి రేవంత్‌కు రాఖీ కట్టారు. సిఎం కుటుంబ సభ్యులు సమక్షంలో వీరిద్దరు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. పరకాల వివాదం తర్వాత కొండా సురేఖ.. సీఎం నివాసానికి వెళ్లడం ఇదే తొలిసారి. సీఎంతో భేటీ అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడకుండానే అక్కడి నుంచి వెళ్లి పోయారు. సీఎం రేవంత్‌రెడ్డికి బంగారు రాఖీ కట్టిన తర్వాత.. ఆమె నివాసంలో కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి మూడోసారి రాఖీ కట్టా. నేను అందరికీ సోదరినే. పండుగ వాతావరణంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయను. ముఖ్యమంత్రికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే శక్తి ఆయనకు ఇవ్వాలని దేవుడిని కోరుకున్నా. ఆడబిడ్డల ఆశీర్వాదాలు సీఎంకు ఎప్పుడూ ఉండాలని కోరుకున్నానని తెలిపారు. ఇటీవల.. ములుగు, పరకాలలో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అయితే

మిగతా2లో...

# అర్హులందరికీ ఇళ్లు కేటాయిస్తాం

**- లక్కీడ్రా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్,ఆగస్టు28 :** క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లలో ప్లాట్లను లాటరీ ద్వారా లబ్దిదారులకు కేటాయిస్తున్నారు. మొదటి దఫాలో 7,350 ఇందిరమ్మ ఇళ్లను అర్హు లకు అందించనున్న ప్రభుత్వం కుత్బుల్లా పూర్, కంటోన్మెంట్, రాజేంద్రనగర్, నాంపల్లి నియో జకవర్గాల్లో లక్కీ డ్రా నిర్వహించింది. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గంలోని మిగతా2లో...

# గవర్నర్‌ను పరామర్శించిన భట్టి

**- ఆరోగ్యంపై ఆరా తీసిన సిఎస్ సంజయ్ జాజు**



**హైదరాబాద్,28 :** తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను లోక్ భవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరామర్శించారు. గుండె సంబ ంధిత సమస్యతో అనారోగ్యానికి గురై ఆస్ప త్రిలో చికిత్స పొందిన మిగతా2లో...

## 2047 నాటికి 50 శాతం
# పచ్చదనమే లక్ష్యం

**- ఏపీ గ్రీన్ కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్‌గా నాగబాబు బాధ్యతల స్వీకరణ**

- పర్యావరణ పరిరక్షణలో ప్రజలనూ భాగస్వాములను చేస్తాం
- మొక్కలు నాటడమే కాదు.. వాటి మనుగడకూ ప్రత్యేక దృష్టి
- అన్ని శాఖలనీ సమన్వయం చేసుకొని లక్ష్యాలను సాధిస్తాం




**మంగళగిరి,ఆగస్టు28 :** ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా నాగబాబు బాధ్యతలు స్వీకరణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అటవీ, వృక్ష సంపదను విస్తరించి 2047 నాటికి మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజలందరూ భాగస్వామ్యమయ్యే మహోద్యమంగా తీర్చిదిద్దేం దుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. "ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నాను. తనపై నమ్మకం

మిగతా2లో...

## పొంచి ఉన్న
# మరో వరద ముప్పు

**- నేపాల్‌లో 547కు చేరిన మృతులు**



2లో



# సెప్టెంబర్ 2 నుంచి బీఆర్ఎస్ పోరుబాట

**వారం రోజుల పాటు కాంగ్రెస్ మోసంపై ప్రచారం**

**పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు**

**హైదరాబాద్,ఆగస్టు28 :** కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల అసమర్ధ పాలనపై సెప్టెంబర్ 2నుంచి వారం రోజుల పాటు బీఆర్ఎస్ చేపట్టిన పోరుబాటను విజయ వంతం చేయాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నుంచి పార్టీ సీనియర్ నేతలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యు లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సెప్టెంబర్ 2న ఆరు గ్యారెంటీల వైఫల్యంపై నియోజకవర్గ మిగతా2లో...

## బంగారం మైనింగ్‌లో హట్టి- సింగరేణి
# జతకట్టాలి

- భవిష్యత్తు ప్రాజెక్టుల్లో కలిసి పనిచేయాలి
- సింగరేణి అధికారులకు భట్టి విక్రమార్క దిశా నిర్ధేశం
- హట్టి, యుటీ బంగారు గనులలో భట్టి విస్తృత పర్యటన




**హైదరాబాద్,ఆగస్టు28 :** బంగారం మైనింగ్‌లో విశేష అనుభవమున్న కర్ణాటక ప్రభుత్వ సంస్థ హట్టి గోల్డ్ మైన్స్‌తో సింగరేణి కలిసి పనిచేసేలా జాయింట్ వెంచర్ అవకాశాలను పరిశీలిం చాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. రెండు ప్రభుత్వ రంగ సంస్థల సాంకేతిక సామర్థ్యం, అనుభవాన్ని సమన్వయం చేస్తే దేశీయ బంగారం ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. కర్ణాటక గోల్డ్ మైన్స్ ప్రాంతంలో రెండో రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం రాయచూర్ జిల్లాలోని హట్టి, యూటి బంగారు గనులను ఉప ముఖ్యమంత్రి సందర్శించారు. బంగారు ఖనిజం తవ్వకం నుంచి శుద్ధ బంగా రం తయారీ వరకు చేపడుతున్న ప్రక్రియలను క్షుణ్ణంగా పరిశీలించారు. మిగతా2లో...

## పెనం మీది నుంచి పొయ్యిలో
# పడ్డట్లు అయ్యింది

**కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు ప్రజల్లో బాధ**

**రేషన్ కార్డులపై మోడీ ఫోటో ఎందుకు వేయరు**

**సిఎస్ సంజయ్ జాజుతో పలు అంశాలపై చర్చించిన ఈటెల**



**హైదరాబాద్,ఆగస్టు28 :** తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్లుగా తయారయ్యిందని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కెసిఆర్‌ను కాదని ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అంతకు మించి అన్నట్లుగా అవినీతి పాలన సాగుతోందని మండిపడ్డారు. తెలంగాణలో కేసీఆర్ పాలనలాగానే.. రేవంత్ రెడ్డి పాలన కూడా తయారయ్యిందని ఈటల రాజేందర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనతో పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డామని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని మిగతా2లో...

## పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య
# ప్రమాణాలు తప్పనిసరి

**నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధానంపై ఆరా తీయాలి**

**నేర నియంత్రణలో సాంకేతికతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి**

**తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశం**




**హైదరాబాద్,28 :** నేరాల దర్యాప్తు, పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశిం చారు. నేరాల సమీక్షను కేవలం గణాం కాలకే పరిమితం చేయకుండా.. ప్రతి నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధా నం, దర్యాప్తు తీరు, ఆయా కేసుల పరిష్కారాన్ని సమగ్రంగా విశ్లేషించాలని సూచించారు. అన్ని యూనిట్ల పోలీసు ఉన్నతాధికారులతో శుక్రవారం డీజీపీ కార్యాలయంలో అర్ధవార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని యూనిట్ల పోలీసు అధికారులకు పలు కీలక అంశాలపై డీజీపీ దిశా నిర్దేశం చేశారు. సాంకేతికతను నేర నియంత్ర ణకు సాధనంగా వినియోగించాలని డీజీపీ సూచించారు. సైబర్, ఆర్థిక నేరాలు తగ్గాయని మిగతా2లో...

పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# 2047 నాటికి 50 శాతం పచ్చదనమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఉంచి ఈ కీలక బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు. ఏపీ గ్రీన్ సొసైటీ నిర్దేశించుకున్న లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేందుకు పూర్తి చిత్తశుద్ధితో కృషి చేస్తాను. రాష్ట్రంలో పచ్చదనం పెంపు, అటవీ విస్తీర్ణం అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాల సాధనకు ఏపీ గ్రీన్ ద్వారా కృషి చేస్తాను. పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యం ప్రస్తుతం రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం 22.96 శాతంగా ఉంది. రాబోయే 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ, వృక్ష సంపదను కలిపి పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే మా ప్రధాన లక్ష్యం. ఇది కేవలం గణాంకాల కోసం పెట్టుకున్న లక్ష్యం కాదు. భావి తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన పర్యావరణం, మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. వాతావరణ మార్పులు ప్రపంచానికి సవాలుగా మారుతున్న ఈ సమయంలో పర్యావరణ పరిరక్షణ అనేది మనందరి బాధ్యత. అందుకే ఏపీ-గ్రీన్ కార్యక్రమాన్ని కేవలం అడవులకే పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి అనుకూలమైన ప్రాంతంలో పచ్చదనాన్ని పెంచేలా కార్యాచరణ చేపడుతున్నాము. వ్యవసాయ భూములు, గ్రామాలు, పట్టణ ప్రాంతాలు, ప్రధాన రహదారుల ఇరువైపులా, కాలువ గట్లు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ప్రాంగణాలు, పరిశ్రమల పరిసరాలు, అనుకూలమైన బంజరు భూములు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తాం. పెద్ద ఎత్తున మొక్కల పెంపకం, తోటల అభివృద్ధిని ప్రోత్సహిస్తాం. ఈ బృహత్తర లక్ష్యం విజయం కావాలంటే ఒక్క శాఖతో సాధ్యమయ్యేది కాదు. వ్యవసాయం, ఉద్యానవనం, పంచాయతీరాజ్, విద్య, పరిశ్రమలు, రెవెన్యూ, జలవనరులు, రవాణా, అటవీ శాఖలతోపాటు అన్ని సంబంధిత ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాం. ఏపీ గ్రీన్ కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా మాత్రమే ఉండకూడదు. రైతులు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత సంస్థలు, విద్యార్థులు, యువత, పారిశ్రామికవేత్తలు, ప్రతి పౌరుడిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలనుకుంటున్నాం. ఏపీ-గ్రీన్‌ను ఒక ప్రభుత్వ పథకంగా కాకుండా, ప్రజలందరూ భాగస్వామ్యమయ్యే గొప్ప ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. మొక్కలు నాటడం మాత్రమే మా లక్ష్యం కాదు. నాటిన మొక్కలను బతికించడం, వాటిని సంరక్షించడం, అవి ఆరోగ్యంగా ఎదిగేలా చూడటమే అసలైన బాధ్యత. నాటిన ప్రతి మొక్క మనుగడపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. వాటి సంరక్షణ, నిర్వహణ కోసం ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తాం" అన్నారు.

# ముఖ్యమంత్రికి రాఖీలు కట్టిన మహిళా మంత్రులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ పాల్గొనలేదు. ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక మంత్రి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. తమ వర్గీయులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మరోవైపు పరకాల బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో రేవూరే అభ్యర్థి అన్న సంకేతం ఇచ్చినట్లయ్యింది. ఇది జరిగిన మరుసటి రోజే కొండా సురేఖ కుమార్తె పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిపైన, స్థానిక ఎమ్మెల్యేపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీచేస్తానని చెప్పారు. సుస్మిత చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి పై చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యవహారంలో పీసీసీ క్రమశిక్షణా కమిటీ మంత్రి కొండా సురేఖకు నోటీసు ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరోపణలకు తానెలా బాధ్యురాలిని అవుతానని సమాధానం ఇచ్చారు. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతోనే పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో సీఎం నివాసానికి కొండా సురేఖ వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలావుంటే బ్రహ్మకుమారీలు, హోంగార్డులు, మహిళా కానిస్టేబుళ్లు కూడా సిఎం రేవంత్ రెడ్డికి రాఖీలు కట్టారు. వారి పట్ల సిఎం రేవంత్ వాత్సల్యం ప్రకటించారు.

# బంగారం మైనింగ్‌లో హట్టి- సింగరేణి జతకట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

హట్టి గోల్డ్ మైన్స్‌కు బంగారం అన్వేషణ, తవ్వకం, ప్రాసెసింగ్, శుద్ధిలో అపార అనుభవం ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. బొగ్గు, ఇతర ఖనిజాల అన్వేషణ, తవ్వకాల్లో సింగరేణికి ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని హట్టి అనుభవంతో జోడించాలని సూచించారు. బంగారం అన్వేషణ, తవ్వకం, వెలికితీత, శుద్ధి, ఆధునిక సాంకేతికత వినియోగం, నిపుణుల సేవలు, మానవ వనరుల శిక్షణ తదితర అంశాల్లో రెండు సంస్థలు సంయుక్తంగా పనిచేసేందుకు కార్యాచరణ రూపొందించాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. దేశ ఆర్థిక భద్రతలో బంగారం కీలక పాత్ర పోషిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. దేశంలో అందుబాటులో ఉన్న బంగారు ఖనిజ వనరులను శాస్త్రీయంగా అన్వేషించి వెలికితీయడంలో సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలు ముందుండాలన్నారు. బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి దేశీయ ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. హట్టి-సింగరేణి భాగస్వామ్య ంతో బంగారం ఉత్పత్తి పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, స్థానిక ఉపాధి కల్పనతోపాటు దేశ ఆర్థికాభివృద్ధికి మేలు జరుగుతుందని తెలిపారు. హట్టి గోల్డ్ మైన్స్‌లోని ప్రొడక్షన్ యూనిట్, ఖనిజ శుద్ధి కేంద్రం, ఎలక్ట్రో విన్నింగ్ కేంద్రాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. గని నుంచి వెలికితీసిన ఖనిజాన్ని వివిధ దశల్లో ప్రాసెస్ చేసి శుద్ధ బంగారంగా మార్చే విధానాన్ని అధికారులు వివరించారు. హట్టి ప్రాజెక్టు ద్వారా రోజుకు సగటున రెండు నుంచి నాలుగు కిలోల బంగారం ఉత్పత్తి అవుతోందని అధికారులు తెలిపారు. యూటి ఓపెన్ కాస్ట్ గోల్డ్ మైన్' వ్యూ పాయింట్ వద్ద నిలబడి బంగారం ముడి మట్టిని వెలికి తీసిన ప్రక్రియను, సేకరించిన ప్రదేశాలను ఆయన ప్రత్యక్షంగా తిలకించారు. ఈ సందర్భంగా ఓపెన్ కాస్ట్ గనిలో ఎంత లోతు నుంచి బంగారం తయారీకి కావలసిన ముడి సరుకును తీశారనే వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బంగారం ఖనిజ గనికి సంబంధించిన సమగ్ర మ్యాప్‌లను లోతుగా పరిశీలించారు. బంగారు ఖనిజ అన్వేషణకు ఏ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తారని అధికారులను అడిగారు. అక్కడి అధికారులు డిప్యూటీ సీఎంతో మొక్కను నాటించారు.అనంతరం యుటీ భూగర్భ గనిలో జరుగుతున్న బంగారు ఖనిజ తవ్వకాలను పరిశీలిం చారు.

భూగర్భ గనిలో ఖనిజం తవ్వకం, రవాణా, యంత్రాల వినియోగం, కార్మికుల భద్రత తదితర అంశాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ పంకజ్ కులశ్రేష్ఠ, రాయచూరు జిల్లా పరిషత్ సభ్యులు అమ్జద్, హట్టి గోల్డ్ మైన్స్ ఉన్నతాధికారులు అరుణవ ఘోష్, సఫీయుల్లా ఖాన్, విధాత్రి ఉపుంద, యెమ్మూరప్ప గౌడ, రిటైర్డ్ కల్నల్ దస్తగిరిసాహెబ్

# గవర్నర్‌ను పరామర్శించిన భట్టి

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం డిశ్చార్జ్ అయ్యి లోక్ భవన్‌కు చేరుకున్న గవర్నర్ ని శుక్రవారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. అలాగే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కూడా గవర్నర్‌ను వేరుగా పరామర్శించారు. ఆయన ఆరోగ్యంపై ఆరా తీసారు.

# అర్హులందరికీ ఇళ్లు కేటాయిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

లక్నీడాలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. అర్హులైన పేదలందరికీ నిష్పక్షపాతంగా ఇళు ఇస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా రూ. వందల కోట్లు ధర పలికే భూముల్లోనూ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. మొదటివిడతలో కులం, మతం, పార్టీ చూడకుండా అర్హులందరికీ ఇళ్లు ఇచ్చామని, మరో 10 రోజుల్లో రెండో విడత జాబితా విడుదల చేస్తామన్నారు. 16 నియోజకవర్గాల్లో స్థలాలు సేకరించి టెండర్లు పూర్తిచేశామన్నారు. రెండు, మూడు రోజుల్లో టవర్ల నిర్మాణం ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ఇళ్ల రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయట్లేదన్నారు. పదేళ్ల తర్వాత ఇంటిని అమ్ముకునే హక్కు లబ్దిదారులకు ఉందన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత ఇంటిని తాకట్టు పెట్టుకునేందుకు అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు.

# పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్లు అయ్యింది

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. శుక్రవారం తెలంగాణ సెక్రటేరియట్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో ఎంపీ ఈటల రాజేందర్ భేటీ అయ్యారు. అనంతరం సెక్రటేరియట్ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ఐదు కిలోల సన్న బియ్యం ప్రజలకు ఇస్తున్నా.. ప్రధాని మోదీ ఫోటో వేయడం లేదని మండిపడ్డారు. ఎవరి జాగీరని మీ ఫొటోలు వేసుకుంటున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం ఇచ్చేది కేంద్రమైతే మీ బొమ్మలెందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. యూఎస్, యూరప్ వెళ్లి.. భారత్‌లో మత కల్లోలాలు జరుగుతున్నాయని అంటారని విమర్శించారు. లుంబిని పార్క్, గోకుల్ చాట్ వద్ద ఎవరి హయాంలో బాంబులు పేలాయని కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎం రేవంత్.. దేశ రాజధాని ఢిల్లీకి వచ్చి మీ ఆశీర్వాదంతోపాటు మీ మద్దతు కావాలంటారని వ్యంగ్యంగా అంటారని తెలిపారు. ఇక్కడికి వచ్చి అదే సీఎం రేవంత్.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పిస్తారని పేర్కొన్నారు. మోదీ దేశానికి ప్రధాని కాబట్టే రాష్ట్రానికి ఇన్ని రహదారులు, రైల్వే అభివృద్ధికి నిధులు వచ్చాయని ఎంపీ ఈటల వివరించారు. రాష్ట్రాల అభివృద్ధిలోనే దేశాల అభివృద్ధి ఉందని మోదీ అంటారని గుర్తు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేంద్ర ప్రభుత్వం మాకెంటి ఇచ్చేదని అన్నారన్నారు. అలాగే ప్రధాని మోదీ ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని కేసీఆర్ ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు. అసలు దేశ ప్రధాని మోదీని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేర్ చేయలేదన్నారు. అలా చేయడం రాష్ట్రాలకు మంచిది కాదని.. అరిష్టమని ఆయన తెలిపారు. తెలంగాణలో ఇందిరమ్మ కమిటీలు వేసి పార్టీ నాయకులకు కేటాయించుకుంటున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ విమర్శించారు. మీ తాత జాగీరు కాదు అలా చేయడానికి అంటూ కాంగ్రెస్ నేతలపై నిప్పులు చెరిగారు. ఇందిరమ్మ ఇళ్లపై కేంద్రానికి ఎలాంటి వివక్షత లేదన్నారు. మూడు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం అడిగిన దాని కంటే రూ.100 కోట్లు అధికంగా కేంద్రం ఇచ్చిందన్నారు. మెట్రో ఫేజ్ -1, ఫేజ్ -2 కు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్ చుట్ట పక్కల గ్రామాలను కూడా కలిపారని చెప్పారు. కానీ వాటిని పట్టించుకోవట్లేదని విమర్శించారని ఓవర్ బ్రిడ్జ (ఆర్ఓబీ), రైలు అండర్ బ్రిడ్జ (ఆర్‌యూబీ) సదుపాయం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీటి నిర్మాణం చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. కేంద్రం సహకరిస్తుందని.. కానీ రూపాయి ఇవ్వక పోయినా రాష్ట్ర ప్రభుత్వం సహకారం కావాలని కేంద్ర మంత్రి వివరించారని ఎంపీ ఈటల ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ అంశంపై తెలంగాణ సీఎస్‌ను కలిసి మాట్లాడానని రేవంత్ తెలిపారు. హైదరాబాద్‌లో అర్బన్, రూరల్ హౌసింగ్ స్కీం పనులు వేగంగా చేయాలని సీఎస్‌ను కోరినట్లు ఎంపీ ఈటల వివరించారు. రైల్వే పెద్ద టెండర్లలో పాల్గొని నగదు తీసుకుంటున్నారని.. కానీ చిన్న చిన్న టెండరల్లో పాల్గొనట్లేదంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. దీని వల్ల అభివృద్ధి కావడం లేదన్నారు. మేడ్చల్, మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్లకు అమృత్ పథకంలో భాగంగా రూ.22 కోట్లు కేంద్రం ఇస్తుందని అన్నారు. అన్ని రైల్వేస్టేషన్లు ఫేస్ లిఫ్టింగ్ చేయడానికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. మేడ్చల్, సికింద్రాబాద్ పరిధిలో గేట్ల వద్ద ఆర్‌వోబీ, ఆర్‌యూబీ నిర్మాణం జరుగుతోందని అన్నారు.

# పొంచి ఉన్న మరో వరద ముప్పు

**ఖాట్మండు, ఆగస్టు28 :** నేపాల్‌లో పెను విషాదాన్ని మిగిల్చిన వరదలలో మరణించిన వారి సంఖ్య శుక్రవారం 547కు చేరింది. సహాయ కార్యక్రమాలు కొనసాగు తుండడంతో శిథిలాల నుంచి మరిన్ని మృతదేహాలు బయటపడుతున్నాయి. భొటెకోషి నది ప్రాంతంలో నీటి మట్టం పెరుగుతుండడంతో మరోసారి వరద ముప్పు పొంచి ఉన్నదన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రెండు రోజుల క్రితం ఆకస్మికంగా ముంచుకొచ్చిన వరదలతో తీవ్ర నష్టం వాటిల్లిన ప్రదేశంలో నీటి మట్టాలు పెరుగుతున్నాయని, దీంతో ఆ ప్రాంతంలో మళ్లీ వరదలు సంభవించే అవకాశం ఉన్నదని నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డీఆరఆరఎంఏ) తెలిపింది. బుధవారం వరదలు సంభవించిన ప్రాంతంలోనే బురదతో కూడిన నీటి మట్టం పెరిగిందని, కాబట్టి ఆ ప్రదేశాన్ని మరోసారి వరద నీరు ముంచెత్తవచ్చునని హెచ్చరించింది. **భారత పర్యాటకులను కలిసిన రాయబారి** వరదల కారణంగా హిమాలయ ప్రాంతాల నుంచి ఖాళీ చేయించిన భార తీయ పర్యాటకులను నేపాల్‌లోని భారత రాయబారి శ్రీవాత్సవ శుక్రవారం కలుసు కున్నారు. ఇండిగో విమానంలో ఖాట్మండు నుంచి భారత్‌కు బయలుదేరిన పర్యాటకులకు ఆయన త్రిభువన్ అంతర్జా తీయ విమానాశ్రయంలో వీడ్కోలు పలి కారు. ఇదిలావుండగా టిబెట్‌లోని చైనా - నేపాల్ సరిహద్దులో సంభవించిన వరదల్లో ఐదుగురు చనిపోయారని, 260 మంది విదేశీయులు సహా 558 మంది జాడ తెలియడం లేదని చైనా తెలిపింది. కాగా విపత్తు సహాయ నిధికి నెల జీతం విరాళంగా అందించాలని నేపాల్ ప్రధాని బాలేంద్ర షా, ఆయన క్యాబినెట్ సహచరులు నిర్ణయించారు. శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని ఖాట్మండు పోస్ట్ పత్రిక తెలియజేసింది. ఆకస్మిక వరదలలో నష్టపోయిన వ్యక్తులు, వ్యాపారుల కోసం సహాయ, ఆర్థిక, పునరావాస ప్యాకేజీని రూపొందించాలని ఆర్థిక మంత్రిత్వ శాఖను క్యాబినెట్ ఆదేశించింది.

# పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలు తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. మాదకద్రవ్యాలు, వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టిసారించామని వెల్లడించారు. ఆయా యూనిట్ల వారీగా నెలవారీ సమీక్షలు తప్పనిసరని స్పష్టం చేశారు. బేసిక్ పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. వృత్తిపరమైన ప్రమాణాలు పాటించాలని మార్గనిర్దేశర చేశారు. ఇటీవల సీసీటీఎన్‌ఎస్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో గతంలో 70 నుంచి 80 శాతంగా ఉన్న.. సీసీటీఎన్ ఎస్ డేటా అప్‌డేట్.. అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో 96 శాతానికి చేరడం అభినందనీ యమని డీజీపీ పేర్కొన్నారు. ప్రతి నెల నిర్వహించే క్రైమ్ రివ్యూ సమావేశాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పోలీసులు పాటించాల్సిన ప్రాథమిక విధానాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రొఫెషనల్ స్టాండర్డ్స్‌ను పాటించడాన్ని అధికారులు పోటీగా తీసుకోవాలని సూచించారు. అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను పరిశీలి ంచాలని డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. ఆయా జిల్లాల పర్యటనలు, పోలీస్‌స్టేషన్ల తనిఖీల సమయంలో గుర్తించే అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నిర్దేశిరచారు. నేరాల ధోరణిని ముందుగానే గుర్తించి, అవసరమైన చోట ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. డీజీపీ సీవీ ఆనంద్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశానికి డీజీ (లా అండ్ ఆర్డర్) మహేశ్ భగవత్, సీఐడీ డైరెక్టర్ శిఖా గోయెల్, ఉమెన్ సేఫ్టీ, సీఐడీ డైరెక్టర్ చారు సిన్హా, ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా హాజరయ్యారు. అలాగే, రాష్ట్రంలోని అన్ని పోలీసు కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను పరిశీలించాలని ఆదేశించారు. రాష్ట్రంలో 7.15శాతం నేరాలు పెరిగాయని డీజీపీ వెల్లడించారు. మాదకద్రవ్యాల కేసుల్లో 46.10శాతం వృద్ధి సాధించిందని అన్నారు. సైబర్, ఆర్థిక నేరాల్లో తగ్గాయని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మొత్తం నేరాల సంఖ్య మూడేళ్లలో 7.15 శాతం పెరిగాయని వివరించారు. 2023-24లో 2,65,377 కేసులు నమోదుకాగా.. 2025-26లో 2,84,363కు చేరాయని చెప్పారు. లక్ష జనాభాకు నేరాల రేటు 481.58 నుంచి 491.59కి పెరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాల కేసులు 2023-24లో 2,026 ఉండగా.. 2025-26లో 2,960కు చేరాయని ప్రస్తావించారు. మూడేళ్లలో 46.10 శాతం పెరిగాయని వెల్లడించారు. వ్యవస్థీకృత నేరాలు 25 నుంచి 451కు పెరిగి 1,704 శాతం వృద్ధిని నమోదు చేశాయని అన్నారు. ట్రాఫిక్ నేరాలు 29,130 నుంచి 31,891కు పెరిగి 9.48 శాతం వృద్ధి చెందాయన్నారు.

# సెప్టెంబర్ 2 నుంచి బీఆర్ఎస్ పోరుబాట

(మొదటి పేజీ తరువాయి)



కేంద్రాల్లో ధర్నాలు, 3న వ్యవసాయ విధ్వంసంపై అన్ని నియోజకవర్గాల్లో రైతు సదస్సులు, నిరసనలు, 4న మహిళలకు ఇచ్చిన హామీల అమలు వైఫల్యంపై ఆందోళనా కార్యక్రమాలు, 5న ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్‌పై పోరాటం, 6న హైదరాబాద్‌లో నగర సమస్యలపై ఆటోలతో భారీ ర్యాలీ, 7న, ప్రజావాణి కేంద్రాల్లో కాంగ్రెస్ హామీల వైఫల్యంపై వినతిపత్రాలు 8న వారం రోజుల పోరాట కార్యక్రమాలపై అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రెస్‌మీట్లు, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలని పార్టీ శ్రేణులను కోరారు. అలాగే సెప్టెంబర్ 10న ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నిరసనలకు బీఆర్ఎస్ పార్టీ తరపున సంఘీభావం తెలియజేయాలన్నారు. మొత్తం కార్యక్రమాలను పార్టీ కేంద్ర కార్యాలయం ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తుందని కేటీఆర్ తెలిపారు. ప్రతి కార్యక్రమంపై నివేదికలు తీసుకోవడంతోపాటు పార్టీ కేడర్‌ను అప్రమత్తం చేసి నాయకులకు అవసరమైన మార్గదర్శకాలు అందజేస్తామని చెప్పారు. పార్టీ నిర్దేశించిన కార్యాచరణను ప్రతి ఒక్కరూ తమ తమ కార్యక్షేత్రాల్లో విజయవంతం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని విజ్ఞప్తి చేశారు.

# పోలీసుల ప్రత్యేక వాహన తనిఖీలు

- పస్రా--మేడారం రోడ్డుపై పోలీసుల స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు!
- పండుగ చేసుకోండి ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు పోలీసుల హెచ్చరిక
- మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు!
- పస్రా--మేడారం ప్రధాన రహదారిపై ముమ్మరంగా వాహన తనిఖీలు
- పండుగ వేళ రోడ్డు భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి











**గోవిందరావుపేటపస్రా, ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 28( పీపుల్స్ న్యూస్)**పండుగ వాతావరణంలో ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తూ పస్రా--మేడారం ప్రధాన రహదారిపై పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం, డ్రైవింగ్ సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి చర్యలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఖ్రూ ఆదేశాల మేరకు, ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్ సూచనలతో, పస్రా సీఐ పీ. దయాకర్ పర్యవేక్షణలో పస్రా ఎస్సై ఎస్.కె. తాజుద్దీన్, తాడ్వాయి ఎస్సై కె. జగదీష్ గౌడ్, నర్లాపూర్/మేడారం ఎస్సై ఎ. కమలాకర్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. మద్యం తాగి వాహనం నడపొద్దు"ఈ సందర్భంగా పోలీసులు వాహనదారులకు కీలక సూచనలు చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాలతో చెలగాటమని, ఒక్కరి నిర్లక్ష్యం వల్ల వాహనం నడిపే వ్యక్తితో పాటు రోడ్డుపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని పోలీసులు హెచ్చరించారు.యువత ముఖ్యంగా మద్యం, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, జీవితాన్ని నాశనం చేసే అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. పండుగలను ఆనందంగా, కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.హెల్మెట్ తప్పనిసరి.. సీట్ బెల్ట్ మరువొద్దుప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనంపై ప్రయాణించే వారు కూడా భద్రతా నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు. కార్లు, ఇతర పెద్ద వాహనాలు నడపే డ్రైవర్లు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.వాహనదారులు తమ వెంట డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ తదితర వాహన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలుట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వంటి ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు."మీ రక్షణే మా బాధ్యత.. మీ సహకారమే మా బలం" అనే విధంగా ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.ప్రజల ప్రాణాల రక్షణే పోలీసుల ప్రధాన కర్తవ్యంపండుగల సమయంలో రోడ్లపై వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో ప్రమాదాలను నివారించేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు. వాహనదారులు అత్యుత్సాహానికి వెళ్లకుండా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, ఇతరుల ప్రాణాలను కూడా గౌరవిస్తూ ప్రయాణించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ఒక్క క్షణం నిర్లక్ష్యం జీవితాంతం కుటుంబాన్ని విషాదంలోకి నెట్టే ప్రమాదం ఉందని పోలీసులు అవగాహన కల్పించారు.యువతకు పోలీసుల పిలుపుమద్యం వద్దు.. డ్రగ్స్ వద్దు.. వేగం వద్దు.. ప్రాణాలపై నిర్లక్ష్యం వద్దు"లిఅంటూ యువతకు పోలీసులు సందేశం ఇచ్చారు.పండుగ అనేది ఆనందం కోసం అని, ఆ ఆనందం మరొక కుటుంబానికి విషాదంగా మారకూడదని సూచించారు. ఇంట్లో కుటుంబ సభ్యులు ఎదురుచూస్తుంటారని గుర్తుంచుకుని ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరేలా ప్రయాణించాలని పోలీసులు కోరారు.పస్రా--మేడారం ప్రధాన రహదారిపై చేపట్టిన ఈ ప్రత్యేక వాహన తనిఖీలు ప్రజల్లో రోడ్డు భద్రతపై మరింత అవగాహన కల్పించడంతో పాటు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసుల నిఘా ఎంత కట్టుదిట్టంగా ఉందో స్పష్టం చేశాయి. మద్యం సేవించి వాహనం నడపడం నేరశీ . మీ ప్రాణాలకు, ఎదుటివారి ప్రాణాలకు ప్రమాదం. పండుగను సంతోషంగా జరుపుకుందాం.. సురక్షితంగా ఇంటికి చేరుకుందాం." ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు పసరా ఎస్సై తాజుద్దీన్. మేడారం ఎస్సై కమలాకర్. తాడువా ఎస్సై జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## చిట్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎడ్లపల్లి సతీష్




**చిట్యాల: (జయశంకర్ భూపాలపల్లి జిల్లా) ప్రతినిధి ఆగస్టు 28( పీపుల్స్ న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా వై. సతీష్ (ఎడ్లపల్లి సతీష్) బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఆయన అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా సీఐ సతీష్ మాట్లాడుతూ:శాంతిభద్రతల పరిరక్షణ: సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం: జూదం, అక్రమ మద్యం, గంజాయి, ఇసుక అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ప్రజల సమస్యల పరిష్కారం: ఠాణాకు వచ్చే బాధితులు, ఫిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.

## చిట్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎడ్లపల్లి సతీష్



**చిట్యాల: (జయశంకర్ భూపాలపల్లి జిల్లా) ప్రతినిధి ఆగస్టు 28( పీపుల్స్ న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా వై. సతీష్ (ఎడ్లపల్లి సతీష్) బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఆయన అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా సీఐ సతీష్ మాట్లాడుతూ:శాంతిభద్రతల పరిరక్షణ: సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం: జూదం, అక్రమ మద్యం, గంజాయి, ఇసుక అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ప్రజల సమస్యల పరిష్కారం: ఠాణాకు వచ్చే బాధితులు, ఫిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.

# బాలికల విద్యే దేశ సాధికారతకు పునాది.

- "బాలికను చదివిద్దాం--దేశాన్ని సాధికారత వైపు నడిపిద్దాం" సందేశంతో రాఖీలు కట్టిన బాలసదనం బాలికలు.
- బాలికలను ఆశీర్వదించి మిఠాయిలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.







**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 28( పీపుల్స్ న్యూస్)**
రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలసదనం బాలికలు శుక్రవారం ములుగు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావును కలిసి రాఖీలు కట్టారు."బాలికను చదివిద్దాం--దేశాన్ని సాధికారత వైపు నడిపిద్దాం" అనే సందేశంతో ప్రత్యేకంగా రూపొందించిన రాఖీలను కలెక్టర్‌కు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలికలను ఆప్యాయంగా పలకరించి ఆశీర్వదించడంతో పాటు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలికలతో మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.బాలికల సంరక్షణ, విద్య, ఆరోగ్యం, భద్రత, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారికి మెరుగైన సేవలు అందించాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. బాలికల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందిస్తుందని భరోసా కల్పించారు.జిల్లా సంక్షేమ అధికారి ఇ.పి. ప్రేమలత మాట్లాడుతూ రక్షాబంధన్ ప్రేమానుబంధంతోపాటు పరస్పర బాధ్యత, రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఒక బాలికను చదివించడం ద్వారా ఆమె భవిష్యత్తుతోపాటు కుటుంబం, సమాజం, దేశ పురోగతికి బాటలు వేయవచ్చని పేర్కొన్నారు. బాలికలకు సురక్షితమైన వాతావరణం, సమాన అవకాశాలు కల్పించి వారి ప్రతిభను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు.ఈ కార్యక్రమంలో బాలల సహాయవాణి జిల్లా సమన్వయకర్త నరేష్, బాలసదనం సిబ్బంది అరుణ, రాణి, సఖి కేంద్రం సిబ్బంది లావణ్య, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల ఏర్పాటు



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 28 (పీపుల్స్ న్యూస్ (**
ములుగు పాత కలెక్టరేట్‌లో ఇప్పటివరకు కొనసాగుతున్న జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయాన్ని నూతనంగా ప్రారంభించిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోకి తరలించినట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. రఫీక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న జీ--20 గదిని జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయానికి జిల్లా కలెక్టర్ కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇకపై జిల్లా పౌర సంబంధాల శాఖకు సంబంధించిన అన్ని కార్యాలయ కార్యకలాపాలు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచే కొనసాగుతాయని తెలిపారు. జిల్లా పౌర సంబంధాల శాఖకు సంబంధించిన అధికారిక సమాచార వ్యవహారాలు, మీడియా సమన్వయం, ఇతర కార్యాలయ కార్యకలాపాలు ఇకపై నూతన ఐడీఓసీ నుంచే నిర్వహించనున్నట్లు డీపీఆర్ఓ ఆ ప్రకటనలో వెల్లడించారు"

# పోగొట్టుకున్న 30 మొబైల్ ఫోన్లు ట్రేస్.. యజమానులకు అప్పగింత

**- బాలానగర్ పోలీసుల చొరవతో బాధితులకు ఊరట**



బాలానగర్ ఆగస్టు 29 ( పీపుల్స్ న్యూస్

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి వారి అసలు యజమానులకు అందించేందుకు బాలానగర్ పోలీసులు చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు ఫిర్యాదు చేసిన మొబైల్ ఫోన్లలో కేంద్ర పరికర గుర్తింపు రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ ద్వారా పోలీసులు ప్రత్యేకంగా దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఇప్పటివరకు 30 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను విజయవంతంగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ట్రేస్ చేసిన ఫోన్లలో 5 మొబైల్ ఫోన్లను శుక్రవారం వాటి అసలు యజమానులకు పోలీసులు అప్పగించారు. దీంతో తమ విలువైన మొబైల్ ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు బాలానగర్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన 25 మొబైల్ ఫోన్లను శనివారం ఉదయం 10:30 గంటలకు బాలానగర్ సహాయ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సంబంధిత యజమానులకు అప్పగించ నున్నట్లు పోలీసులు తెలిపారు. పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్ల వివరాలను సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా వాటిని గుర్తించేందుకు అవకాశం ఉంటుందని పోలీసులు సూచించారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ప్పుడు ఆలస్యం చేయకుండా పోలీసులకు ఫిర్యాదు చేసి, అందుబాటులో ఉన్న సాంకేతిక సేవలను వినియోగించుకోవాలని కోరారు. ప్రజల భద్రత, ఆస్తుల పరిరక్షణకు బాలానగర్ పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజలకు అవసరమైన సమయంలో పోలీసు శాఖ అండగా ఉంటుందని బాలానగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

# రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఆత్మీయత చాటుకున్న బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు

**- మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు**

బాలానగర్ ఆగస్టు 29 ( పీపుల్స్ న్యూస్

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బాలానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నాయకురాళ్లు ఆత్మీయంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గౌరవ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనకు రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగం, నమ్మకం, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళా నాయకురాళ్లు రవీందర్ రెడ్డికి రాఖీ కట్టి తమ ఆత్మీయ అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు సమాజంలో సోదరభావం, ఐక్యత, పరస్పర సహకారం పెంపొందాలని వారు ఆకాంక్షించారు. రాఖీ పౌర్ణమి కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, సోదర సోదరీమణుల మధ్య ఉన్న ప్రేమ, అనుబంధం, రక్షణ, బాధ్యతలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పర్వదినమని వారు పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో



ఆనందం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి సోదర సోదరీమణుల బంధం మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ అందరికీ హృదయపూర్వక రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా బాలానగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నాయకురాళ్ల మధ్య సోదరభావం, ఆత్మీయత వెల్లివిరిసింది. రాఖీ పౌర్ణమి వేడుకలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించడంతో కార్యక్రమం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది

# ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు రాఖీ కట్టిన ఎడ్ల కవిత

**-- అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి వేడుకలు**

బాలానగర్ ఆగస్టు 29 ( పీపుల్స్ న్యూస్)



రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు దళిత ఐక్య వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల కవిత రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎడ్ల కవిత మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో మహిళలకు గౌరవం, భద్రత కల్పించడంతో పాటు, సోదరభావం, మానవతా విలువలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు రాఖీ కట్టి, ఆయన ఎల్లప్పుడూ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి ప్రతి ఒక్కరి జీవితంలో ప్రేమ, ఆప్యాయత, సోదరభావాన్ని పెంపొందించే పవిత్రమైన పండుగ అని తెలిపారు. మహిళలు, సోదరీమణుల సంక్షేమం, భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అన్నారు.రాఖీ కట్టిన ఎడ్ల కవితకు ఎమ్మెల్యే కృష్ణారావు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది.

# రక్షాబంధన్ సందర్భంగా సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపిన బేతి సతీష్, మునిగాల రాజు








పవిత్రమైన రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా వెంకటాపురం మండలానికి చెందిన రిపోర్టర్లు బేతి సతీష్, మునిగల రాజు మండల ప్రజలకు, సోదర సోదరీమణులకు హృదయ పూర్వక రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయత, నమ్మకానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగ ప్రతి కుటుంబంలో సంతోషాన్ని నింపాలని వారు ఆకాంక్షించారు. ఈ పర్వదినం కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేసి, ప్రేమ, సోదరభావం, ఐక్యతతో సమాజం ముందుకు సాగాలని కోరుకున్నారు. వెంకటాపురం మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించలని ఆకాంక్షిస్తూ బేతి సతీష్, మునిగల రాజు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 28 (పీపుల్స్ న్యూస్) చిన్ననాటి స్నేహబంధాన్ని చాటుకుంటూ పదవ తరగతి సహచరులు మానవతా దృక్పథంతో ఆపన్న కుటుంబానికి అండగా నిలిచారు.ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొలనుపాక లింగమూర్తి అనారోగ్యంతో బాధపడుతూ ఈ నెల 24వ తేదీన మృతి చెందారు. లింగమూర్తి మృతితో విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఆయన చిన్ననాటి పదవ తరగతి స్నేహితులు శుక్రవారం ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చేరుకున్నారు. 2003--2004 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు లింగమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ వంతు సహాయంగా రూ. 21,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలిచి, స్నేహబంధానికి నిజమైన అర్థాన్ని చాటుకున్నారు.లింగమూర్తితో తమకున్న చిన్ననాటి అనుబంధాన్ని గుర్తుచేసుకున్న స్నేహితులు, ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా స్నేహితుల మానవతా దృక్పథాన్ని పలువురు అభినందించారు.

# రాఖీ పండగకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన సోదరులు.

**అన్నదమ్ములకు శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి లీగల్ సెల్ సిలంబరేషన్.**

హైదరాబాద్, (ఆగస్టు 28) :-

అన్నా చెల్లెల అనుబంధానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఈ రాఖీ పండుగను ప్రతి చోట ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు. ఎంతోమంది కుటుంబాలలో ఎక్కడో ఒకచోట తారతమ్యాలు ఏర్పడి.విడిపోయి ఉంటారు ఇప్పటికీ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తూ ఒకే కుటుంబంలో ముగ్గురు అన్నదమ్ములు అది కూడా ఒకరు రాజకీయంలో రాణిస్తూ ప్రస్తుత రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తూ ముందుకు సాగుతున్న వ్యక్తి ఒకరైతే మరొకరు హైకోర్టు న్యాయవాదిగా వ్యవహరిస్తూ బార్కౌన్సిల్ చైర్మన్గా ఎన్నిక కాబోతున్న పొన్నం అశోక్ గౌడ్ ఒక దిక్కు మరొకరు తాను ఒక రంగంలో రాణిస్తూ ఇప్పటికీ అందరూ ఒకే చోట ఉండి మా ప్రజలందరికీ ఆదర్శంగా నిలిచారు ఈ అన్నదమ్ములు. ఇలాంటి వారికి మేము ఎప్పుడు అండగా ఉంటూ వారి అడుగుజాడల్లో ముందుకు నడుస్తామందు మరొక్కసారి హైకోర్టు న్యాయవాదులు అందరికీ పొన్నం ప్రభాకర్ అశోక్ గౌడ్ (టిపిసిసి లీగల్ చైర్మన్) కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు టీపీసీసీ లీగల్



అడ్వైజర్ హైకోర్టు న్యాయవాది శీలంబరేషన్.

# ప్రభుత్వ భూములకు రక్షణ ఏదీ..?














**కుత్బుల్లాపూర్ ఆగస్టు 28 (పీపుల్స్ న్యూస్)**
ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్న ఆరోపణలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో వినిపిస్తున్నాయి. గాజులరామారం పరిధిలోని సర్వే నంబర్ 329లో ప్రభుత్వ భూములపై అక్రమంగా కబ్జాలు, నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుంచి కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉన్నప్పటికీ, కబ్జాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నా చర్యలు ఎందుకు కనిపించడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవైపు ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## కబ్జాదారుల చేతుల్లోకి ప్రభుత్వ భూములు?

సర్వే నంబర్ 329లోని ప్రభుత్వ భూములపై కొందరు వ్యక్తులు కన్నేసి, దశలవారీగా ఆక్రమణలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో ముందుగా నిర్మాణ సామగ్రిని ఏర్పాటు చేసి, అనంతరం నిర్మాణాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు స్పందిం చకపోవడంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఈ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్నప్పటికీ, తిరిగి అదే ప్రాంతంలో నిర్మాణాలు కొనసాగుతున్నాయా అన్న అంశంపైఅధికారులుస్పష్టతఇవ్వాల్సినఅవసరం ఉంది.

## నిర్మాణాలు జరుగుతున్నా అధికారులకు కనిపించవా..?

ప్రభుత్వ భూమిలో నిర్మాణం ప్రారంభమైన వెంటనే గుర్తించి అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు.. నిర్మాణాలు పూర్తయ్యే వరకు ఎందుకు వేచి చూస్తున్నారన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నా యి. ప్రభుత్వ భూముల సరిహద్దులను గుర్తించి, హద్దులు నిర్ణయించి, రక్షణ చర్యలు చేపట్టాల్సిన యంత్రాంగం ఎక్కడుందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

## రెవెన్యూ--హైడ్రా సమన్వయం ఎక్కడ..?

ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ శాఖతో పాటు సంబంధిత ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు సమన్వయంతో పనిచేయాల్సి ఉంది. అయితే గాజులరామారం సర్వే నంబర్ 329 విషయంలో రెవెన్యూ అధికారులు, హైడ్రా యంత్రాంగం మధ్య సమన్వయం లోపించిందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే వాటిని వెంటనే నిలిపివేసి, కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఉన్నతాధికారులు దృష్టి సారించాలి

సర్వే నంబర్ 329పై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర సర్వే నిర్వహించడంతో పాటు ప్రభుత్వ భూముల ప్రస్తుత స్థితిపై నివేదిక విడుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు. కబ్జాలు, అక్రమ నిర్మాణాలు నిజమేనని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రభుత్వ భూములకు కాపలా ఎవరు..? కబ్జాదారులను అడ్డుకునేది ఎప్పుడు..?

సర్వే నంబర్ 329ను కాపాడేందుకు రెవెన్యూ యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది..? అన్నది వేచి చూడాలి.

శనివారం, ఆగస్టు 29, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 6

## రక్షాబంధన్ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక

**- తలసాని సాయి కిరణ్ యాదవ్**



**సనత్ నగర్, ఆగస్టు 28 (పీపుల్స్ న్యూస్ )**
అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగా లకు రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ అన్నారు.రక్షాబంధన్ సందర్భంగా శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సాయి కిరణ్ యాదవ్‌ను ఆయన చెల్లెళ్లు శ్వేత, స్వాతి కలిశారు. ఈ సందర్భంగా ఆయన చేతికి రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్ల అనుబంధం ఎప్పటికీ ఇలాగే ప్రేమానురాగాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. రక్షాబంధన్ పండుగ కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, ఆప్యాయతలను మరింత పెంపొందిస్తుందని పేర్కొన్నారు.

## ప్రజల కోసం ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కడమే ప్రజాపాలనా?

**- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్ర విమర్శలు**

**సనత్ నగర్, ఆగస్టు 28 (పీపుల్స్ న్యూస్)**
ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కడమే ప్రజాపాలనా? అని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. రైతులకు రైతు భరోసా, మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, విద్యార్థులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్ వంటి అనేక హామీలను మేనిఫెస్టోలో ప్రకటించి అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, రోడ్లు, కలెక్టరేట్ భవనాలను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన అభివృద్ధి పనులు ఏమున్నాయని ప్రశ్నించారు. ప్రజాపాలన అంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలు, కుమ్ములాటలతోనే సమయం గడుపుతోందని, ప్రజా సమస్యలను పూర్తిగా గాలికొదిలేసిందని తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని అన్నారు.రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని, మరో రెండేళ్ల తర్వాత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని తలసాని శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## బషీర్ బాగ్ విద్యుత్ అమరులకు సీపీఎం ఘన నివాళి

**- విద్యుత్ సంస్కరణలు, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి**
**- సీపీఎం పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులు నామని బిక్షపతి డిమాండ్**



**రామగుండం ఎన్టీపీసీ,ఆగస్టు 28 (పీపుల్స్ న్యూస్)**
బషీర్ బాగ్ విద్యుత్ అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సీపీఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో విద్యుత్ అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులు నామని బిక్షపతి మాట్లాడుతూ.. 2000 సంవత్సరంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు షరతులకు లొంగి విద్యుత్ సంస్థల విభజన, ప్రైవేటీకరణ పేరుతో వినియోగదారులపై భారాలు మోపేందుకు, ఉచిత విద్యుత్‌ను ఎత్తివేసేందుకు కుట్రలు చేసిందన్నారు. దీనికి వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో ఆరు నెలల పాటు చారిత్రాత్మక విద్యుత్ ఉద్యమం సాగిందని గుర్తుచేశారు.2000 ఆగస్టు 28న హైదరాబాద్‌లోని బషీర్ బాగ్‌లో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ప్రజలపై పోలీసులు జరిపిన కాల్పుల్లో రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ప్రాణత్యాగాల స్ఫూర్తితో విద్యుత్ రంగా పరిరక్షణకు పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఉచిత విద్యుత్‌కు ఎసరు పెట్టే కుట్రలుప్రస్తుతం తెలంగాణలో రైతు డిస్కంలు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ద్వారా రైతులు, బడుగు బలహీన వర్గాలకు అందుతున్న ఉచిత విద్యుత్‌ను దూరం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని బిక్షపతి ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఈ విద్యుత్ సంస్కరణల విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాపోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ సభ్యులు ఈట్ల లక్ష్మారెడ్డి, దండ రాఘవరెడ్డి, కాదాసి మల్లేష్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల ఆత్మీయ బంధానికి రక్షాబంధన్ సాక్ష్యం

- మహిళల గౌరవం, భద్రతే సమాజ ప్రగతికి పునాది: నీలం మధు
- నీలం మధుకు రాఖీలు కట్టి అభిమానాన్ని చాటిన మహిళలు













**పటాన్ చేరు : ఆగస్టు 28 (పీపుల్స్ న్యూస్)**
అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, బాధ్యతలకు రక్షాబంధన్ పండుగ సాక్ష్యంగా నిలుస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.శుక్రవారం రాఖీ పండుగను పురస్కరించుకుని నీలం మధు నివాసంలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు నీలం మధుకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నీలం మధు వారికి మిఠాయిలు అందిస్తూ ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ రక్షాబంధన్ భారతీయ సంస్కృతిలో ఎంతో పవిత్రమైన పండుగ అని అన్నారు. ఇది కేవలం ఒక దారాన్ని కట్టే సంప్రదాయం మాత్రమే కాదని, పరస్పర విశ్వాసం, ఆత్మీయత, రక్షణకు ఇచ్చే మాటకు ప్రతీక అని పేర్కొన్నారు.సమాజంలో ప్రతి మహిళ గౌరవంగా, భద్రంగా జీవించే వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నీలం మధు అన్నారు. మహిళల గౌరవం, భద్రతకు ప్రాధాన్యత ఇచ్చిన ప్పుడే సమాజం నిజమైన ప్రగతి సాధిస్తుందని పేర్కొన్నారు.మహిళల అభ్యున్నతి, సాధికారతకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని నీలం మధు స్పష్టం చేశారు. సోదరభావం, సామాజిక ఐక్యతను పెంపొందించే రక్షాబంధన్ వంటి పండుగలు ప్రజల మధ్య ఆత్మీయతను మరింత పెంచుతాయని అన్నారు.

# సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 30 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల గుర్తింపు

**- ఐదు ఫోన్లను బాధితులకు అప్పగించిన బాలానగర్ పోలీసులు**







**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 28 (పీపుల్స్ న్యూస్)**
పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు అందజేయడంలో బాలానగర్ పోలీసులు మరోసారి సమర్థత చాటారు. ప్రజలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసిన ఫిర్యాదుల ఆధారంగా మొత్తం 30 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను పోలీసులు విజయవంతంగా గుర్తించారు.ఈ సందర్భంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, డీఐ, సిబ్బంది కలిసి గుర్తించిన మొబైల్ ఫోన్లలో 5 ఫోన్లను వాటి అసలైన యజమానులకు అప్పగించారు. తమ మొబైల్ ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.మిగిలిన గుర్తించిన మొబైల్ ఫోన్లను సంబంధిత యజమానులకు రేపు ఉదయం 10:30 గంటలకు బాలానగర్ ఏసీపీ చేతుల మీదుగా అందజేయనున్నట్లు పోలీసులు తెలిపారు.పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గుర్తించేందుకు సీఈఐఆర్ పోర్టల్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోలీసులు సూచించారు. ప్రజల భద్రత, సేవకు బాలానగర్ పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని తెలిపారు.

# వికలాంగుల ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

**-- వికలాంగుల హక్కుల పోరాట సమితి వినయ్ మాదిగ.**



**మల్కాజిగిరి:ఆగస్టు 28**

వికలాంగులకు ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి చౌరస్తాలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు. ఎన్ వినయ్ మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎం.జె.ఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ మాదిగ, వినయ్ మాదిగ మాట్లాడుతూ వికలాంగుల హక్కుల కోసం మందకృష్ణ మాదిగ 19 ఏళ్ల క్రితం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉద్యమాన్ని నిర్మించారని తెలిపారు. ఆ ఉద్యమం ద్వారా వికలాంగులకు అనేక హక్కులు, ప్రయోజనాలు సాధించామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్‌ను పెంచి అందించాలని డిమాండ్ చేశారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చట్టసభలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్న విధంగానే వికలాంగులకు కూడా వారి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. వికలాంగులకు దక్కాల్సిన హక్కులు, వాటా సాధించే వరకు భవిష్యత్తులోనూ ఉద్యమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ కుమార్,బి రజిత,ఎం వెంకటేష్ బి నరసింహ,ఈశ్వరయ్య, అజిరా బేగం,సూరజ్, ప్రకాష్,ఎస్ కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకు ప్రతీక రాఖీ పండగ : గుండా నిరంజన్

**- గుండా నిరంజన్ కు రాఖీ కట్టిన మల్కాజ్గిరి మహిళా కాంగ్రెస్ అక్క చెల్లెలు....**
**- అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల ఆప్యాయతే రక్షాబంధన్**



**మల్కాజిగిరి, ఆగస్టు 28**

కులమతాలకు ప్రతీక రాఖీ పండగ అని మల్కాజిగిరి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీడియా కన్వీనర్ గుండా నిరంజన్ అన్నారు. శుక్రవారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని మల్కాజిగిరి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆశ ఆధ్వర్యంలో గుండా నిరంజన్ కు రాఖీలు కట్టారు. మహిళా కాంగ్రెస్ లో ముస్లింలు కూడా రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొని రాఖీలు కట్టి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా గుండా నిరంజన్ మాట్లాడుతూ అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖీ పండుగ ఎంతో పవిత్రంగా జరుపుకుంటామని అక్క తమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల ఆప్యాయత, అనురాగానికి రక్షాబంధన్ ప్రతీక అని కొనియాడారు. రక్షాబంధన్ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు యూసుఫ్, మల్కాజ్గిరి మహిళా కాంగ్రెస్ నాయకురాలు భాగ్యలక్ష్మి జన, చైతన్య, చిన్న రాణి, రోజా రమణి, జిన్ని, మహాలక్ష్మి అనిత తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి బ్రదర్స్ కి రాఖీ కట్టిశు భాకాంక్షలు తెలిపిన దయ్యాల నవనీత



రాఖీ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం వారి నివాసంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల శ్రీశైలం కురుమ సతీమణి దయ్యాల నవనీత మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దయ్యాల నవనీత మాట్లాడుతూ.. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల ఆత్మీయత, ప్రేమానురాగాలకు ప్రతీక అని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం దయ్యాల శ్రీశైలం కురుమ, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, యాదాద్రి భువనగిరి జిల్లా మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఆయనకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమికి రక్షణ కరువు!

- **జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్పలో యథేచ్ఛగా కబ్జాలు ?**
- **డబ్బాలు, టిఫిన్ సెంటర్ల ముసుగులో ఆక్రమణల**

**ఆరోపణలు.. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు**









**కుత్బుల్లాపూర్ : ఆగస్టు 28 (పీపుల్స్ న్యూస్)**

జగద్గిరిగుట్ట డివిజన్‌లోని రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాల్సిన అధికారులు గతంలో హద్దులు, గుర్తులు ఏర్పాటు చేసినప్పటికీ ప్రస్తుతం ఆక్రమణలు కొనసాగుతున్నాయని రాజీవ్ గృహకల్ప వాసులు ఆరోపిస్తున్నారు.రాజీవ్ గృహకల్ప పరిధిలోని సర్వే నంబర్ 348/1లో 24 ఎకరాల 78 గుంటల ప్రభుత్వ భూమిని నిరుపేదల కోసం ఇళ్ల నిర్మాణానికి కేటాయించినట్లు స్థానికులు చెబుతున్నారు. మొత్తం 104 బ్లాకులు మంజూరు కాగా, గుట్టలు, బండరాళ్ల ప్రాంతం కావడంతో 54 బ్లాకుల నిర్మాణం పూర్తయి లబ్ధిదారులకు అందజేశారు. మిగిలిన ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఖాళీగా ఉండటంతో కొందరి కన్ను స్థలాల పై పడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**బండరాళ్లను పేల్చి స్థలం విక్రయించారా?**

సొసైటీ కార్యాలయం వెనుక సుమారు 1,000 గజాల ప్రభుత్వ స్థలంలో ఉన్న బండరాళ్లను పేలుడు పదార్థాలతో తొలగించి, ఆ స్థలాన్ని సుమారు రూ.50 లక్షలకు విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. అలాగే 36వ బ్లాక్ ముందు టిఫిన్ సెంటర్ ముసుగులో సుమారు 80 గజాల స్థలాన్ని రూ.20 లక్షలకు విక్రయించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేషన్ షాప్ పక్కన ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ స్థలం ఖాళీగా ఉండటంతో కొందరు ఆక్రమణకు పాల్పడుతున్నారని, ప్రశ్నించిన వారిపై బెదిరింపులు, దాడులకు దిగుతున్నారనే ఆరోపణలు కూడా స్థానికుల నుంచి వస్తున్నాయి.

**శివాలయం పేరుతో భూమి ఆక్రమణ?**

54వ బ్లాక్ కింద సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని శివాలయం పేరుతో ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రాజీవ్ గృహకల్ప వాసులు ఆరోపిస్తున్నారు. శివాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో కూడా పనులు జరుగుతున్నాయని, వీటి వెనుక కొందరి ప్రమేయం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.అలాగే 7వ బ్లాక్ వెనుక ఉన్న ప్రభుత్వ స్థలాన్ని నరేష్ అనే వ్యక్తి సుమారు రూ.10 లక్షలకు విక్రయించి పంచుకున్నట్లు సమాచారం ఉందని స్థానికులు చెబుతున్నారు. ఈ ఆరోపణలపై అధికారిక నిర్ధారణ అవసరం ఉంది.

**104 ఎకరాల భూమిపై మరో వివాదం?**

ప్రభుత్వ భూములకు సంబంధించిన సర్వే నంబర్ల విషయంలో కూడా అక్రమ పత్రాలు సృష్టించి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సర్వే నంబర్ 222కు సంబంధం లేని ఇతర సర్వే నంబర్లను చూపిస్తూ పరికి చెరువు చుట్టూ ఉన్న సుమారు 104 ఎకరాల ప్రభుత్వ భూమిని విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కేవలం రూ.20 వేలకే విక్రయించినట్లు పత్రాలు రాయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

**లోకాయుక్త వరకు వెళ్లిన వివాదం**

ఈ భూముల వ్యవహారంపై గతంలో లెనిన్ నగర్‌కు చెందిన వెంకటేష్‌తో పాటు మరికొందరు లోకాయుక్తను ఆశ్రయించినట్లు స్థానికులు తెలిపారు. ఈ వ్యవహారంపై సుమారు పదేళ్లుగా కేసు కొనసాగుతున్న సమయంలో పలువురు ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు ప్రాంతాన్ని పరిశీలించినట్లు వారు పేర్కొన్నారు.గతంలో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విద్యాసాగర్ రావు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు జగన్, దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ తహసీల్దార్లు సంజీవరావు, గౌరీ వస్తతో పాటు రెవెన్యూ సిబ్బంది, రాజకీయ నాయకులు ప్రభుత్వ భూములను పరిశీలించినట్లు స్థానికులు గుర్తుచేస్తున్నారు.

**ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి**

గతంలో రెవెన్యూ సిబ్బంది రాజీవ్ గృహకల్ప చుట్టూ ప్రభుత్వ భూములకు గుర్తులు ఏర్పాటు చేసినప్పటికీ, ప్రస్తుతం వాటి పరిరక్షణపై పర్యవేక్షణ కొరవడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా సమగ్ర సర్వే నిర్వహించి, హద్దులు నిర్ణయించి, ప్రభుత్వ భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.అదేవిధంగా భూముల విక్రయాలు, ఆక్రమణలపై వచ్చిన ఆరోపణలను రెవె న్యూ అధికారులు సమగ్రంగా విచారించి, వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ భూమి అని నిర్ధారణ అయితే ఆక్రమణలను తొలగించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎన్టీపీసీ రామగుండంలో ప్లాంట్ స్థాయి NOCET--2026

**- విజేతగా "పర్యావరణ్" బృందం**









**రామగుండం ఎన్టీపీసీ,ఆగస్టు 28 (పీపుల్స్ న్యూస్)**

ఎన్టీపీసీ రామగుండంలోని ఈడీసీ మిలీనియం హాల్‌లో ప్లాంట్ స్థాయి 'నోసెట్' (చీూజజు--2026) పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా పూర్తయ్యాయని ,ఉద్యోగులలో దాగివున్న విజ్ఞానం, సృజనాత్మకత, నూతన ఆలోచనలను వెలికితీసి ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్ట్ ఎక్సక్యూటీవ్ డైరెక్టర్( ఈడి) చందన కుమార సామంత అన్నారు.ఈ పోటీలలో మొత్తం 9 బృందాలు పాల్గొని సంస్థాగత అభివృద్ధి, మెరుగైన పనితీరు ఆవిష్కరణలపై తమ విశ్లేషణాత్మక ప్రజెంటేషన్లను ప్రదర్శించాయనీ తెలిపారు. ప్రదర్శనల అనంతరం, ప్రతిభను కనబరిచిన "పర్యావరణ్" బృందం ప్రథమ స్థానంలో నిలిచి విజేతగా అవతరించిన ,ఈ బృందం త్వరలో జరగనున్న రీజినల్ లెవల్ చీూజజు--2026 పోటీల్లో ఎన్టీపీసీ రామగుండం తరఫున ప్రాతినిధ్యం వహించనుందనీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ప్రారంభ , ముగింపు ఉత్సవాలకు ఎన్టీపీసీ రామగుండం ఈడీ (ఆర్‌డటీ) చందన్ కుమార్ సామంత అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులలో జ్ఞాన భాగస్వామ్యం, నిరంతర అభ్యాసం సంస్థ అభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. విజేతగా నిలిచిన "పర్యావరణ్" బృందంతో పాటు, పోటీలో పాల్గొన్న అన్ని బృందాలకు వారి ఉత్సాహం మరియు సృజనాత్మకతను అభినందిస్తూ ఈడీ సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు జనరల్ మేనేజర్లు (+వీం), సీనియర్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# రాఖీ పండుగ వేళ ఆడబిడ్డకు అండగా జిల్లా కలెక్టర్...!

**స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్ అందజేత...!!**
**ఆత్మవిశ్వాసంతో స్వశక్తిపై నిలబడాలని మహిళకు కలెక్టర్ ప్రోత్సాహం!!!**




**జనగామ, ఆగస్టు 27**

రాఖీ పండుగ వేళ ఓ ఆడబిడ్డ జీవితంలో ఆత్మవిశ్వాసం, ఆశలను నింపేలా... జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదరణగా నిలిచి, స్వావలంబనకు చేయూత అందించారు.శుక్రవారం, జనగామ జిల్లా, దేవరుప్పుల మండలం, నీర్మాల గ్రామానికి చెందిన... మహమ్మద్ సుల్తానా బేగం జీవన పరిస్థితులను తెలుసుకొని, ఆమె స్వయం ఉపాధి పొందేందుకు కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల తన ఛాంబర్‌లో కుట్టు మిషన్‌ను అందజేశారు.తన భర్త కుటుంబ బాధ్యతలను వదిలి వెళ్లిపోవడంతో నాలుగేళ్ల చిన్నారితో ఒంటరిగా జీవనం సాగిస్తున్న... సుల్తానా బేగం, తనకు స్థిరమైన ఆదాయం లేదని, చిన్న పాపను పోషించేందుకు ఉపాధి కల్పించాలని... జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆమె పరిస్థితిని సహృదయంతో పరిశీలించిన కలెక్టర్, స్వశక్తితో జీవనోపాధి సంపాదించే మార్గాన్ని చూపాలనే ఉద్దేశంతో వెంటనే కుట్టు మిషన్‌ను అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి మహిళ తనలోని సామర్థ్యాన్ని నమ్ముకొని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. కష్టపడే వారికి అవకాశాలు తప్పక లభిస్తాయని, ఈ కుట్టు మిషన్ సుల్తానా బేగం జీవితానికి కొత్త ప్రారంభం కావాలని ఆకాంక్షించారు. కుట్టు పనిని ఉపాధిగా మలుచుకొని తన చిన్నారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని, కుటుంబానికి అండగా నిలవడంతో పాటు సమాజంలో ఆత్మగౌరవంతో జీవించాలని సూచించారు.రాఖీ పండుగ సోదర--సోదరీమణుల అనుబంధానికి ప్రతీక అని పేర్కొంటూ, సమాజంలోని ఆపదలో ఉన్న మహిళలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని పిలుపునిచ్చారు.కుట్టు మిషన్ అందుకున్న మహమ్మద్ సుల్తానా బేగం, జిల్లా కలెక్టర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశం తనకు కొత్త జీవితంపై ఆశను కల్పించిందని, కష్టపడి పని చేసి, తన కుమార్తెను మంచి చదువులు చదివించి, ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.రాఖీ పండుగను పురస్కరించుకొని అందించిన ఈ కుట్టు మిషన్ ఒక మహిళ జీవితంలో కొత్త ఆశలకు నాంది పలికింది. కష్టపడి స్వశక్తితో జీవనోపాధి సంపాదిస్తూ తన చిన్నారి భవిష్యత్తును తీర్చిది ద్దుకోవాలనే ఆమె సంకల్పానికి ఇది బలమైన చేయూతగా నిలిచి ంది. ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ముందుకు సాగితే ప్రతి మహిళ స్వావలంబన సాధించి, తన కుటుంబానికి, సమాజానికి ఆదర్శ ంగా నిలవగలదనే సందేశాన్ని ఈ సంఘటన చాటి చెప్పింది.

# నేరాలపై లోతైన విశ్లేషణతోనే కట్టడి

- సాంకేతికతను సమర్థంగా వినియోగించాలి.. మాదకద్రవ్యాలు, వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక నిఘా
- సీసీటీఎన్ఎస్ డేటా నవీకరణ 96 శాతానికి.. యూనిట్ల వారీగా నెలవారీ క్రైమ్ సమీక్షలు తప్పనిసరి
- క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ.. బేసిక్ పోలీసింగ్, వృత్తిపరమైన ప్రమాణాల అమలుకు డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశం













హైదరాబాద్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 28 (పీపుల్స్ న్యూస్)
నేరాల నియంత్రణకు కేవలం గణాంకాలను పరిశీలించడం సరిపోదని, ప్రతి నేరం వెనుక ఉన్న కారణాలు, నేరస్థుల విధానం, దర్యాప్తు తీరు, కేసుల పరిష్కారాన్ని లోతుగా విశ్లేషించాలని డీజీపీ సీవీ ఆనంద్ పోలీసు అధికారులను ఆదేశించారు. నేర దర్యాప్తు, పోలీసింగ్‌లో వృత్తిపరమైన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. డీజీపీ కార్యాలయంలో శుక్రవారం అన్ని పోలీసు యూనిట్ల ఉన్నతాధికారులతో నిర్వహించిన అర్ధవార్షిక నేర సమీక్ష సమావేశంలో రాష్ట్రంలో నేరాల పరిస్థితి, నేరాల ధోరణులు, దర్యాప్తు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, వ్యవస్థీకృత నేరాలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.

**మూడేళ్లలో 7.15 శాతం పెరిగిన మొత్తం నేరాలు**

రాష్ట్రంలో మొత్తం నేరాల సంఖ్య మూడేళ్లలో 7.15 శాతం పెరిగింది. 2023-24లో 2,65,377 కేసులు నమోదుకాగా, 2025-26లో 2,84,363కు చేరాయి. లక్ష జనాభాకు నేరాల రేటు 481.58 నుంచి 491.59కు పెరిగింది.
అయితే తీవ్ర నేరాల విషయంలో మాత్రం గణనీయమైన తగ్గుదల నమోదైంది. 2024-25లో 7,019గా ఉన్న గ్రేవ్ క్రైమ్ కేసులు 2025-26లో 6,294కు తగ్గాయి. ఏడాది వ్యవధిలో 10.33 శాతం తగ్గుదల నమోదైంది.

**సైబర్, ఆర్థిక నేరాల్లో ఊరట**

సైబర్ నేరాలు 25,373 నుంచి 22,000కు తగ్గి 13.29 శాతం క్షీణించాయి. ఆర్థిక నేరాలు 37,690 నుంచి 32,684కు తగ్గి 13.28 శాతం తగ్గాయి. ఈ రెండు విభాగాల్లో తగ్గుదల సానుకూల పరిణామంగా పోలీసు శాఖ భావిస్తోంది. ప్రధాన కమిషనరేట్లలోనూ తీవ్ర నేరాలు తగ్గాయి. హైదరాబాద్‌లో 1,483 నుంచి 1,094కు తగ్గగా, సైబరాబాద్‌లో 656 నుంచి 613కు, మల్కాజిగిరిలో 664 నుంచి 549కు తగ్గాయి.

**మాదకద్రవ్యాల కేసులు 46.10 శాతం పెరుగుదల**

మాదకద్రవ్యాల కేసుల పెరుగుదల పోలీసు శాఖకు ప్రధాన సవాలుగా మారుతోంది. 2023-24లో 2,026గా ఉన్న కేసులు 2025-26లో 2,960కు చేరాయి. మూడేళ్లలో 46.10 శాతం పెరుగుదల నమోదైంది. సైబరాబాద్‌లో మాదకద్రవ్యాల కేసులు 266 నుంచి 508కు పెరిగి 90.98 శాతం వృద్ధి నమోదైంది. ఆదిలాబాద్‌లో 57 నుంచి 219కు, నిజామాబాద్‌లో 62 నుంచి 123కు కేసులు పెరిగాయి. మాదకద్రవ్యాల సరఫరా, వినియోగంపై ప్రత్యేక నిఘా పెట్టాలని డీజీపీ అధికారులకు సూచించారు.

**వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి**

వ్యవస్థీకృత నేరాలు కూడా భారీగా పెరిగాయి. 2023-24లో 25గా ఉన్న కేసులు 2025-26లో 451కు చేరడం, ఏకంగా 1,704 శాతం పెరుగుదలను సూచిస్తోంది. ఈ నేపథ్యంలో వ్యవస్థీకృత నేరాల వెనుక ఉన్న నెట్‌వర్క్‌లను గుర్తించి, వాటిపై సమన్వయంతో చర్యలు చేపట్టాలని డీజీపీ దిశానిర్దేశం చేశారు.

**సాధారణ నేరాలపై ఆందోళన**

తీవ్ర నేరాలు తగ్గుతున్నప్పటికీ సాధారణ నేరాలు మాత్రం పెరుగుతున్నాయి. 2023-24లో 2,59,201గా ఉన్న నాన్-గ్రేవ్ కేసులు 2025-26లో 2,78,069కు చేరాయి. మూడేళ్లలో 7.28 శాతం పెరుగుదల నమోదైంది.
ఫ్యూచర్ సిటీలో 23.70 శాతం, సైబరాబాద్‌లో 17.32 శాతం, మల్కాజిగిరిలో 13.53 శాతం పెరుగుదల నమోదైంది. జిల్లాల వారీగా కొమురం భీం ఆసిఫాబాద్‌లో 70.88 శాతం, ఆదిలాబాద్‌లో 60.71 శాతం పెరుగుదల నమోదైంది.

**ట్రాఫిక్ నేరాలూ పెరుగుతున్నాయ్**

రాష్ట్రంలో ట్రాఫిక్ నేరాలు 29,130 నుంచి 31,891కు పెరిగి మూడేళ్లలో 9.48 శాతం వృద్ధి చెందాయి. సైబరాబాద్, మల్కాజిగిరిలోనూ కేసుల సంఖ్య పెరిగింది. కొమురం భీం ఆసిఫాబాద్‌లో ట్రాఫిక్ కేసులు భారీగా పెరగడం కూడా సమీక్షలో ప్రస్తావనకు వచ్చింది.

**మహిళలు, చిన్నారులపై నేరాల్లో స్వల్ప తగ్గుదల**

మహిళలు, చిన్నారులపై నేరాలు 2024-25లో 31,593 నుంచి 2025-26లో 31,108కు తగ్గాయి. ఏడాది వ్యవధిలో 1.54 శాతం తగ్గుదల నమోదైంది. అయితే 2023-24తో పోలిస్తే కేసుల సంఖ్య ఇంకా అధికంగానే ఉంది. మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని డీజీపీ సూచించారు.

**సీసీటీఎన్ఎస్ డేటా నవీకరణ 96 శాతానికి**

సీసీటీఎన్ఎస్ డేటా అప్‌డేట్‌పై ప్రత్యేక దృష్టి సారించడం వల్ల గతంలో 70--80 శాతంగా ఉన్న డేటా నవీకరణ ఇప్పుడు 96 శాతానికి చేరిందని డీజీపీ తెలిపారు. అధికారులు, సిబ్బంది సమష్టి కృషిని ఆయన అభినందించారు. డిజిటల్ పోలీసింగ్ పోర్టళ్లలో సమాచారాన్ని నిర్ణీత గడువులోగా కచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. డేటా ఆధారిత పోలీసింగ్ ద్వారా నేరాల ధోరణులను ముందుగానే గుర్తించి, అవసరమైన ప్రాంతాల్లో లక్ష్యిత చర్యలు చేపట్టాలని సూచించారు.

**ఏఐ, టీజీ-కాప్, హాక్ఐ వినియోగంపై సమీక్ష**

నేర నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థంగా వినియోగించాలని డీజీపీ స్పష్టం చేశారు. ఏఐ ఆధారిత పోలీసింగ్ అప్లికేషన్లు, సీసీటీఎన్ఎస్, టీజీ-కాప్, హాక్ఐ తదితర డిజిటల్ వేదికల పనితీరు, వినియోగంపై అధికారులు ప్రజెంటేషన్లు ఇచ్చారు. కొత్త నేర చట్టాల అమలు, ఇంటర్ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్, సైబర్ నేరాల నియంత్రణ, ఈగల్ కార్యకలాపాలు, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ పనితీరు, కేసుల భారంపైనా సమీక్ష జరిగింది.

**బేసిక్ పోలీసింగ్ తప్పనిసరి**

క్షేత్రస్థాయిలో పోలీసులు పాటించాల్సిన ప్రాథమిక పోలీసింగ్ విధానాలను కచ్చితంగా అమలు చేయాలని డీజీపీ ఆదేశించారు. అధికారులు పోలీస్‌స్టేషన్లను నిరంతరం తనిఖీ చేస్తూ, అక్కడి పరిస్థితులను నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు. అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాల పర్యటనలు, పోలీస్‌స్టేషన్ల తనిఖీల సమయంలో గుర్తించిన లోపాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**నెలవారీ క్రైమ్ రివ్యూలకు ప్రాధాన్యం**

ప్రతి పోలీసు యూనిట్‌లో నిర్వహించే నెలవారీ క్రైమ్ రివ్యూ సమావేశాలను మరింత సమర్థంగా నిర్వహించాలని డీజీపీ సూచించారు. ఆయా ప్రాంతాల్లో మారుతున్న నేర ధోరణులకు అనుగుణంగా పోలీసింగ్ ప్రాధాన్యతలను ఎప్పటికప్పుడు మార్చుకోవాలని చెప్పారు. సమర్థమైన బేసిక్ పోలీసింగ్, కచ్చితమైన డేటా విశ్లేషణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, క్షేత్రస్థాయి నిరంతర పర్యవేక్షణతోనే నేర నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు.
సమీక్షా సమావేశానికి డీజీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్, సీఐడీ డైరెక్టర్ శిఖా గోయెల్, ఉమెన్ సేఫ్టీ, సీఐడీ డైరెక్టర్ చారు సిన్హా, ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా, రాష్ట్రంలోని పోలీసు కమిషనర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మల్లాయి చెరువు అక్రమణ పై అధికారుల పరిశీలన.

- చెరువు మధ్యలో రోడ్డు నిర్మాణం పై ప్రజల ఆగ్రహం.
- తప్పిదం జరిగిందన్న రియల్ ఎస్టేట్ వ్యాపారి..
- సంఘటన స్థలాన్ని సందర్శించనున్న ఇరిగేషన్ అధికారులు.



రాజాపేట, ఆగస్టు 28
రాజాపేట మండలం చెల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని మల్లాయి చెరువు కబ్జా విషయంపై రెవెన్యూ, సర్వేయర్ అధికారులు శుక్రవారం సందర్శించారు. ఎట్టకేలకు గత రెండు రోజులుగా వార్త దినపత్రికలో ప్రచురితమైతున్న వార్తలకు అధికారులు స్పందించి సంఘటన స్థలాన్ని సందర్శించారు. 223, 224 సర్వే నెంబర్లలో భూమి విక్రయం, 15 ఎకరాల రెండు గుంటల స్థలం, చెరువు శిఖం, ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ ల ఆక్రమణ పై అధికారులు సర్వే జరిపారు. గ్రామస్తులు రైతులు నాయకులు ప్రజాప్రతినిధులు సంఘటన స్థలం వద్ద పరిస్థితులను వివరించారు. 15 ఎకరాల రెండు గుంటలు కొనుగోలు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి స్థానికులతో ఫోన్లో మాట్లాడుతూ చెరువు మధ్యలో రోడ్డు నిర్మాణం తప్పిదం జరిగిందని ఒప్పుకున్నట్లు తెలిపారు. కాగా ఇరిగేషన్ శాఖ అధికారులు సర్వే జరిపి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆర్ఐ పల్లెపాటి నర్సింలు, సర్వేయర్లు తెలిపారు. చెరువు శిఖం, ఎఫ్ టి ఎల్., బఫర్ జోన్ల స్థలాలను కాపాడాలని లేనిపక్షంలో ఆందోళన చేపట్టనున్నట్లు గ్రామస్తులు హెచ్చరించారు.

## జనగామ నియోజకవర్గంలోని నా ప్రియమైన సోదరీ సోదరులందరికీ రక్షాబంధన్ పర్వదిన శుభాకాంక్షలు...!

**- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...!!**




జనగామ, ఆగస్టు 27
రాఖీ అంటే కేవలం మణికట్టుకు కట్టే దారం కాదు...అది అన్నాచెల్లెళ్ల మధ్య ఉండే అనుబంధానికి ప్రతీక...అక్కాతమ్ముళ్ల మధ్య ఉండే ఆప్యాయతకు నిదర్శనం...కష్టకాలంలో నేనున్నానంటూ ఇచ్చే భరోసాకు గుర్తు...జీవితాంతం తోడుగా నిలిచే ప్రేమకు ప్రతిరూపం... జనగామ గడ్డ పై ప్రతి ఇంట్లో సోదర ప్రేమ వెల్లివిరియాలి...ప్రతి సోదరి ముఖంలో చిరునవ్వు ఉండాలి...ప్రతి సోదరుడి హృదయంలో బాధ్యత ఉండాలి...ప్రతి కుటుంబంలో సంతోషం, శాంతి, సౌభాగ్యం నిండాలి. ప్రజా జీవితంలో ఉన్న నాకు జనగామ నియోజకవర్గ ప్రజలందరూ ఒక కుటుంబంలా...మీ కష్టాల్లో, మీ సంతోషాల్లో మీతో కలిసి నడవడం నా బాధ్యతగా భావిస్తున్నాను. ప్రతి సోదరి తన అన్నలో భరోసాను చూడాలి...ప్రతి అన్న తన సోదరిలో ఆత్మీయతను చూడాలి...మన జనగామ ఒక కుటుంబంలా కలిసిమెలిసి ముందుకు సాగాలి. ఈ రక్షాబంధన్ సందర్భంగాజనగామ నియోజకవర్గంలోని ప్రతి సోదరి సోదరుడికి...ప్రతి కుటుంబానికి...ఆయురారోగ్యాలు, ఆనందం, ఐశ్వర్యం, సుఖ సంతోషాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను...జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.

## రక్షాబంధన్ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు

**-: డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ నాయక్...!**



జనగామ, ఆగస్టు 27
జూబ్లీ హిల్స్‌లోని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి గారి నివాసంలో శుక్రవారం రోజున రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ నాయక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రికి రాఖీ కట్టి, ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.

## కులమతాలకు ప్రతీక రాఖీ పండగ...!

**అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల ఆప్యాయతే..రక్షాబంధన్...!!**





జనగామ/ బచ్చన్నపేట, ఆగస్టు 28 కులమతాలకు ప్రతీక రాఖీ పండగ బచ్చన్నపేట మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని...మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా రాఖీలు కట్టి రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొని... రాఖీలు కట్టి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖీ పండుగ ఎంతో పవిత్రంగా జరుపుకుంటామని అక్క తమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల ఆప్యాయత, అనురాగానికి రక్షాబంధన్ ప్రతీక అని కొనియాడారు. మండలంలోని పలు గ్రామాలలో బంధుమిత్రులు అన్నా చెల్లెలు అక్క తమ్ముడు ఎంతో ఆప్యాయంగా రక్షాబంధన్ ఘనంగా జరుపుకున్నారు.

## రాఖీ పండగకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన సోదరులు.

**అన్నదమ్ములకు శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి లీగల్ సెల్ సిలంబరేషన్.**



**హైదరాబాద్, (ఆగస్టు 28) :-** అన్నా చెల్లెల అనుబంధానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఈ రాఖీ పండుగను ప్రతి చోట ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు. ఎంతోమంది కుటు ంబాలలో ఎక్కడో ఒకచోట తారతమ్యాలు ఏర్పడి.విడిపోయి ఉంటారు ఇప్పటికీ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తూ ఒకే కుటుంబంలో ముగ్గురు అన్నదమ్ములు అది కూడా ఒకరు రాజకీయంలో రాణిస్తూ ప్రస్తుత రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తూ ముందుకు సాగుతున్న వ్యక్తి ఒకరైతే మరొకరు హైకోర్టు న్యాయవాదిగా వ్యవహరిస్తూ బార్కౌన్సిల్ చైర్మన్గా ఎన్నిక కాబోతున్న పొన్నం అశోక్ గౌడ్ ఒక దిక్కు మరొకరు తాను ఒక రంగంలో రాణిస్తూ ఇప్పటికీ అందరూ ఒకే చోట ఉండి మా ప్రజలందరికీ ఆదర్శంగా నిలిచారు ఈ అన్నదమ్ములు. ఇలాంటి వారికి మేము ఎప్పుడు అండగా ఉంటూ వారి అడుగుజాడల్లో ముందుకు నడుస్తామందు మరొక్కసారి హైకోర్టు న్యాయవాదులు అందరికీ పొన్నం ప్రభాకర్ అశోక్ గౌడ్ (టిపిసిసి లీగల్ చైర్మన్) కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు టీపీసీసీ లీగల్ అడ్వైజర్ హైకోర్టు న్యాయవాది శీలంబరేషన్.

## రాజాపేట లో రాఖీ పండుగ వేడుకలు





**రాజాపేట ఆగస్టు 28**
రాజాపేట మండలంలో రాఖి పండుగ వేడుకలు శుక్రవారం సంతోషంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాలలో ఉన్న అక్క చెల్లెలు రాజాపేట లోని ఆడపడుచులు తన సోదరులకు రాఖీ కట్టేందుకు ప్రయాణమయ్యారు. రక్షాబంధన్ తో సోదరీ సోదరుల బంధం మరింత బలపడనుందని అన్నారు. రాఖీ కట్టించుకున్న సోదరులు తన అక్కచెల్లెళ్ల నుండి ఆశీర్వాదం పొందారు. కాగా రాఖీ దుకాణాలు మండల కేంద్రంలో 20 కి పైగా వెలిశాయి. ప్రత్యేక ఆకర్షణతో రాఖీ దుకాణాలను ఏర్పాటు చేసి అనేక రకాల రాఖీలను విక్రయించారు. ఒక రూపాయి నుండి వెయ్యి రూపాయల వరకు విలువ చేసే రాఖీలను అమ్మడానికి దుకాణం దారులు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది మరింత విశేషమైన రాఖీలు దుకాణాలలో కనిపించాయి.

## ప్రేమ అనురాగాలకు ప్రతీక రాఖీ పండుగ

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**



**గజ్వేల్ ఆగస్టు 28**
రాఖీ పండుగ సోదర, సోదరీల మధ్య ఉన్న పవిత్రమైన ప్రేమానుబంధానికి ప్రతీక అని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. రాఖీ అనేది మణికట్టుకు కట్టే దారం మాత్రమే కాదని, సోదరుడి సుఖసంతోషాలను కోరుతూ సోదరి కట్టే ప్రేమబంధం, ఆప్యాయతకు ప్రతిరూపమని తెలిపారు. సోదరి కట్టే రాఖీలో ప్రేమ, ఆత్మీయత ఉంటే సోదరుడి ఆశీస్సుల్లో భరోసా, అనురాగం ఉంటాయని అన్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేస్తూ, జీవితంలో ఎన్ని మార్పులు వచ్చినా సోదర, సోదరీల బంధం ఎప్పటికీ చెదరని అనుబంధమని పేర్కొన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరీమణులు తమ సోదరులకు రాఖీ కట్టి, అక్షింతలు వేసి ఆశీర్వదించి, హారతి ఇచ్చి స్వీట్లు తినిపించుకోవడం భారతీయ కుటుంబ విలువలకు అద్దం పడుతుందని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాల్లో రక్షాబంధనానికి ఎంతో విశిష్టమైన స్థానం ఉందని, ఈ పండుగ కుటుంబాల్లో ప్రేమ, ఐక్యత, పరస్పర గౌరవాన్ని మరింత పెంపొందిస్తుందని రామకోటి రామరాజు అన్నారు. రాఖీ బంధం ప్రతి ఇంటా ప్రేమను పంచాలి.. ప్రతి హృదయంలో ఆత్మీయతను నింపాలి.. సోదర, సోదరీల అనుబంధం చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# ముడుపులు ఇస్తే సక్రమం..
# ఇవ్వకుంటే అక్రమమా?

- "పైసలు కొట్టు.. ఇల్లు కట్టు" అన్నట్టుగా టౌన్‌ప్లానింగ్ వ్యవహారమా?
- రెసిడెన్షియల్ పర్మిషన్‌తో కమర్షియల్ భవనం.. అక్రమ సెల్లార్, అదనపు అంతస్తుపై అధికారుల మౌనం!






**కుత్బుల్లాపూర్ : ఆగస్టు 28 (పీపుల్స్ న్యూస్)**
అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు గాజులరామారం సర్కిల్--57 పరిధిలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. అనుమతులు ఒక రకంగా.. నిర్మాణాలు మరో రకంగా సాగుతున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు స్థానికుల నుంచి వెల్లువెత్తుతున్నాయి.
చిత్తరమ్మ ఆలయం ఎదురుగా కొనసాగుతున్న ఓ నిర్మాణంపై స్థానికులు పలు ఆరోపణలు చేస్తున్నారు. రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని కమర్షియల్ భవనం నిర్మిస్తున్నారని, అనుమతులకు విరుద్ధంగా సెల్లార్ నిర్మాణంతో పాటు అదనపు అంతస్తు కూడా చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు.

**పర్మిషన్ ఒకటి.. నిర్మాణం మరొకటి?**
భవన నిర్మాణానికి మంజూరైన అనుమతులు, వాస్తవంగా జరుగుతున్న నిర్మాణాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అసలు విషయం బయటపడుతుందని స్థానికులు అంటున్నారు. రెసిడెన్షియల్ పర్మిషన్ పేరుతో కమర్షియల్ కార్యకలాపాలకు అనువుగా భవనం నిర్మిస్తున్నట్లయితే నిబంధనలను ఉల్లంఘించినట్లే అవుతుందని వారు పేర్కొంటున్నారు.అదనంగా అక్రమ సెల్లార్, అనుమతికి మించిన అంతస్తు నిర్మాణం జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు.

**ముడుపుల ఆరోపణలపై అధికారులు సమాధానం చెప్పాలి!**
"ముడుపులు ఇస్తే సక్రమం.. ఇవ్వకుంటే అక్రమం" అన్నట్టుగా టౌన్‌ప్లానింగ్ వ్యవహారం సాగుతోందా? అనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. "పైసలు కొట్టు.. ఇల్లు కట్టు" అనే విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో, అక్రమ నిర్మాణాలకు ఎవరి అండదండలు ఉన్నాయో అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.అయితే ముడుపులు తీసుకున్నారనే ఆరోపణలకు ఇప్పటివరకు ఆధారాలు బయటపడలేదు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సి ఉంది.

**చర్యలు ఎప్పుడు?**



అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతుంటే నోటీసులు జారీ చేసి, నిర్మాణాన్ని నిలిపివేసి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత టౌన్‌ప్లానింగ్ అధికారులపై ఉంది. కానీ నిర్మాణం కొనసాగుతున్నా అధికారులు స్పందించకపోవడంపై అనుమానాలు మరింత బలపడుతున్నాయని స్థానికులు అంటున్నారు.అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించి, మంజూరైన బిల్డింగ్ పర్మిషన్, నిర్మాణ ప్లాన్, వాస్తవ నిర్మాణాన్ని సరిపోల్చి పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే నిర్మాణంపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అక్రమ నిర్మాణాలకు సహకరించిన అధికారుల పాత్రపైనా ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతామని అధికారులు చెప్పే మాటలు కాగితాలకే పరిమితమా? లేక క్షేత్రస్థాయిలో చర్యలు ఉంటాయా? అన్నది వేచి చూడాలి.

# రెండు వైపులా అక్రమ పార్కింగ్..
# ట్రాఫిక్ జామ్‌తో ప్రజలకు చుక్కలు!

- డీటీడీసీ కొరియర్ మెయిన్ రోడ్ నుంచి కీర్తి అపార్ట్‌మెంట్స్ వరకు రోడ్డంతా కార్లే
- నిబంధనలు గాలికి.. పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు? వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్






**హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో ఆగస్టు 28 (పీపుల్స్ న్యూస్)**
ఎస్.ఆర్. నగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని డీటీడీసీ కొరియర్ మెయిన్ రోడ్ నుంచి కీర్తి అపార్ట్‌మెంట్స్ వరకు రహదారికి ఇరువైపులా వాహనాలను అక్రమంగా పార్కింగ్ చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి రెండు వైపులా కార్లు వరుసగా నిలిపివేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి తరచూ ట్రాఫిక్ జామ్ అవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రోడ్డు పార్కింగ్ స్థలంగా మారిందా?**
ప్రధాన రహదారికి ఇరువైపులా వాహనాలను ఇష్టారాజ్యంగా నిలిపివేయడంతో రహదారి వెడల్పు తగ్గిపోతోంది. ఎదురెదురుగా వాహనాలు వచ్చిన సమయంలో సైతం సులభంగా దారి ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో ట్రాఫిక్ స్తంభిస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, ఇతర వాహనాలు వెళ్లేందుకు కూడా ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ట్రాఫిక్ పోలీసులు ఎక్కడ?**
అక్రమ పార్కింగ్ కారణంగా ప్రతిరోజూ సమస్య ఎదురవుతున్నప్పటికీ సంబంధిత ట్రాఫిక్ పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నో-పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాలను నిలిపితే జరిమానాలు విధించడం, అవసరమైతే వాహనాలను తొలగించడం వంటి చర్యలు చేపట్టాల్సి ఉన్నా పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఇకనైనా కఠిన చర్యలు తీసుకోవాలి**
డీటీడీసీ కొరియర్ మెయిన్ రోడ్ నుంచి కీర్తి అపార్ట్‌మెంట్స్ వరకు రెండు వైపులా అక్రమంగా నిలిపిన కార్లను వెంటనే తొలగించి, ట్రాఫిక్ రాకపోకలకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అవసరమైన చోట నో-పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేసి, నిరంతర తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.ఇకనైనా ఎస్.ఆర్. నగర్ ట్రాఫిక్ పోలీసులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి అక్రమ పార్కింగ్‌కు అడ్డుకట్ట వేయకపోతే సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. రోడ్లు ప్రజల రాకపోకల కోసం.. ప్రైవేట్ పార్కింగ్ కోసం కాదని అధికారులు గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల కోసం ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కడమే ప్రజాపాలనా?

## కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్ర విమర్శలు



సనత్ నగర్, ఆగస్టు 28 (పీపుల్స్ న్యూస్)
ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కడమే ప్రజాపాలనా? అని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. రైతులకు రైతు భరోసా, మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం, విద్యార్థులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్ వంటి అనేక హామీలను మేనిఫెస్టోలో ప్రకటించి అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, రోడ్లు, కలెక్టరేట్ భవనాలను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన అభివృద్ధి పనులు ఏమున్నాయని ప్రశ్నించారు. ప్రజాపాలన అంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు.





కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలు, కుమ్ములాటలతోనే సమయం గడుపుతోందని, ప్రజా సమస్యలను పూర్తిగా గాలికొదిలేసిందని తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని అన్నారు.
రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని, మరో రెండేళ్ల తర్వాత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని తలసాని శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.











# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్



గజపతినగరం, ఆగస్టు 28,
ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఏఎంసీ చైర్మన్ పివివి గోపాల రాజు పేర్కొన్నారు. శుక్రవారం గజపతినగరం పార్టీ కార్యాలయం నందు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ క్యాంప్ కార్యాలయ సిబ్బందితో కలిసి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ లో నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్య ల పరిష్కార నిమిత్తం 21 ఫిర్యాదులు అందినట్లు పేర్కొన్నారు. ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని సూచించినట్లు తెలిపారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

## గజపతినగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు



1. Summary of Credit Plan 2026-27

Amount In Crores

| Sector | ACP for the year 2025-26 | Achievement (as on 31.03.2026) | % of Achvment | ACP proposed for the year 2026-27 | Increase over last year | % of Increase over last year 2025-26 |
|---|---|---|---|---|---|---|
| Short Term Crop Production Loans | 6756 | 7054 | 104% | 7048 | 292 | 4% |
| Agr. Term Loans incl Infra and ancillary | 6744 | 8647 | 128% | 7688 | 944 | 14% |
| Total Agriculture | 13500 | 15701 | 116% | 14736 | 1236 | 9% |
| Total MSME | 17000 | 18368 | 108% | 20614 | 3614 | 21% |
| Total Other Priority Sector | 2500 | 2090 | 84% | 2823 | 323 | 13% |
| Total Priority Sector | 33000 | 36159 | 110% | 38173 | 5173 | 16% |
| Non-Priority Sector | 50500 | 89017 | 176% | 62475 | 11975 | 24% |
| Total Credit Plan | 83500 | 125176 | 150% | 100648 | 17148 | 21% |

Scanned with CamScanner

విజయనగరం ఆగస్టు 28
అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూడా ఓటు హక్కు కల్పించాలని గజపతినగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ రోణంకి గోపాలకృష్ణ గారిని కోరినట్లు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఎస్ఐఆర్ ప్రక్రియపై జిల్లా ఎలక్టోరల్ అబ్జర్వర్ రోణంకి గోపాలకృష్ణ శుక్రవారం కలెక్టరేట్‌లో ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న గజపతినగరం మార్కెట్ కమిటీ చైర్మన్ పి వి వి గోపాల రాజు అధికారులకు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఇందులో ముఖ్యంగా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని, తప్పనిసరిగా యువత ఓట్లు ఓటర్ లిస్టులో ఉండేలా చర్యలు చేపట్టాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొండపల్లి కొండలరావు, మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర నాయుడు తదితరులు పాల్గొన్నారు.ం

# హెచ్ఎంటీ ప్రధాన రహదారి పక్కన చెత్త కుప్పలు!

## పారిశుద్ధ్యంపై అధికారుల నిర్లక్ష్యం.. దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రయాణికులు, స్థానికులు

కుత్బుల్లాపూర్ : ఆగస్టు 28 (పీపుల్స్ న్యూస్)
చింతల్ సర్కిల్ నుంచి జగద్గిరిగుట్ట మీదుగా షాపూర్‌నగర్ వరకు వెళ్లే హెచ్ఎంటీ ప్రధాన రహదారి పక్కన చెత్త డంపింగ్ యథేచ్ఛగా కొనసాగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే ప్రధాన రహదారి పక్కనే చెత్త కుప్పలు దర్శనమిస్తుండటంతో పారిశుద్ధ్య నిర్వహణపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.





### చెత్త కుప్పలే స్వాగత తోరణాలా?

ప్రధాన రహదారి పక్కన ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోవడంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. చెత్తలోని వ్యర్థాలు రోడ్డుపైకి చేరుతుండటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు చెత్త కుప్పలను తప్పించుకుంటూ ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. చెత్తను ఎప్పటికప్పుడు తరలించాల్సిన పారిశుద్ధ్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే సమస్య రోజురోజుకూ ముదురుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెత్త పేరుకుపోవడంతో దోమలు, ఈగలు విజృంభించే ప్రమాదం ఉందని, పరిసరాల్లో నివసించే ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని చెబుతున్నారు.

### అధికారుల దృష్టికి సమస్య వెళ్లినా ఫలితం శూన్యమేనా?

ప్రధాన రహదారి కావడంతో ప్రతిరోజూ అధికారులు, ప్రజాప్రతినిధులు, వాహనదారులు ఇదే మార్గంలో ప్రయాణిస్తున్నప్పటికీ చెత్త కుప్పలు మాత్రం తొలగకపోవడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది పర్యవేక్షణ ఎక్కడ? చెత్తను రహదారి పక్కన డంపింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఏం చేస్తున్నారంటూ నిలదీస్తున్నారు.



### వెంటనే చెత్త తొలగించాలి

హెచ్ఎంటీ ప్రధాన రహదారి పక్కన పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించి, ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రహదారి పక్కన చెత్త డంపింగ్‌కు శాశ్వతంగా అడ్డుకట్ట వేసి, వ్యర్థాలను సేకరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు. ఇకనైనా అ ధి, కా ం ౦ ల ం క్షేత్రస్థాయిలో పర్యటిం చి పరిస్థితిని పరిశీలి ంచి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బం దిపై చర్యలు తీసుకో వడంతో పాటు ప్రధాన రహదారిని చెత్త డంపింగ్ కేంద్రంగా మార్చకుండా కఠిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతు న్నారు.



# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

## తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు రాఖీలు కట్టిన సోదరీమణులు



సనత్ నగర్, ఆగస్టు 28 (పీపుల్స్ న్యూస్)రక్షాబంధన్ సందర్భంగా మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఆయన సోదరీమణులు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు.
శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని నివాసంలో జరిగిన రక్షాబంధన్ వేడుకల్లో తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరీమణులు రాణి, రమాదేవి, లక్ష్మీ పాల్గొని ఆయనకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన సోదరీమణులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. అదేవిధంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరులు నర్సింగ్ యాదవ్, మహేష్ యాదవ్, ధర్మేందర్ యాదవ్, స్కైలాబ్ యాదవ్‌లకు కూడా సోదరీమణులు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. కుటుంబ సభ్యుల మధ్య రక్షాబంధన్ వేడుకలు ఆత్మీయంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగాయి.

# సచిన్ టెండూల్కర్ లెజెండరీ క్లబ్‌లోకి జో రూట్..




పాకిస్థాన్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో మైదానంలోకి అడుగుపెట్టడమే తడవుగా ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ చరిత్ర సృష్టించారు. టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన అరుదైన మైలురాయిని అందుకోవడంతో పాటు సచిన్ టెండూల్కర్, రికీ పాంటింగ్ వంటి దిగ్గజాల సరసన నిలిచారు. లార్డ్స్ వేదికగా ప్రారంభమైన రెండో టెస్టు మ్యాచ్ జో రూట్ కెరీర్‌లో 168వ టెస్టు మ్యాచ్ కావడం విశేషం. ఈ మ్యాచ్‌తో ఆయన ఆస్ట్రేలియా పూర్వ దిగ్గజ కెప్టెన్లు రికీ పాంటింగ్, స్టీవ్ వాలు ఆడిన 168 టెస్టుల రికార్డును సమం చేశారు. అంతేకాకుండా తన తోటి ఇంగ్లాండ్ ఆటగాడు స్టువర్ట్ బ్రాడ్ ఆడిన 167 టెస్టుల రికార్డును దాటేసి అత్యధిక మ్యాచ్‌లు ఆడిన జాబితాలో టాప్-5లోకి దూసుకెళ్లారు.అత్యధిక మ్యాచ్‌లు ఆడిన విషయంలో పాంటింగ్, స్టీవ్ వా సరసన చేరినప్పటికీ, సాధించిన పదూసుకెళ్లారు. త్యధిక మ్యాచ్‌లు ఆడిన రుగుల విషయంలో రూట్ వారి కంటే చాలా ఎత్తులో ఉన్నారు. జో రూట్ ఇప్పటివరకు 14,184 పరుగులు చేయగా, రికీ పాంటింగ్ 13,378 పరుగులు, స్టీవ్ వా 10,927 పరుగులు మాత్రమే చేశారు. ప్రస్తుతం రూట్ కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడిన వారిలో కేవలం జేమ్స్ అండర్సన్ (188 మ్యాచ్‌లు), సచిన్ టెండూల్కర్ (200 మ్యాచ్‌లు) మాత్రమే ఉన్నారు. టెస్టు క్రికెట్ చరిత్రలోనే 200 మ్యాచ్‌లు ఆడిన ఏకైక క్రికెటర్‌గా భారత రత్న సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. సచిన్ మైలురాయిని దాటడానికి రూట్ మరో 32 టెస్టు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇంగ్లాండ్ జట్టు ప్రతి సంవత్సరం ఆడే టెస్టు మ్యాచ్‌ల సంఖ్యను బట్టి చూస్తే, ఫిట్‌నెస్ కాపాడుకుంటే రాబోయే కొన్నేళ్ళలో సచిన్ పేరిట ఉన్న అత్యధిక మ్యాచ్‌లు, అత్యధిక పరుగుల రికార్డులను కూడా రూట్ చెరిపివేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.రెండో టెస్టు మ్యాచ్ తొలి రోజున లార్డ్స్ మైదానంలో దూసుకెళ్లారు.అత్యధిక మ్యాచ్‌లు ఆడిన టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్‌కు ఆరంభంలోనే కోలుకోలేని దెబ్బ తగిలింది. కేవలం 36 పరుగులకే టాప్-3 వికెట్లను కోల్పోగా, జో రూట్ కూడా 4 పరుగులకే పెవిలియన్ చేరారు. అనంతరం జార్డన్ కాక్స్ (55), జేమీ స్మిత్ (61) అర్ధ సెంచరీలతో ఆదుకోవడంతో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ 9 వికెట్ల నష్టానికి 248 పరుగులు చేయగలిగింది. పాకిస్థాన్ బౌలర్లలో మహమ్మద్ అబ్బాస్ 4 వికెట్లు, అలీ 3 వికెట్లతో చెలరేగారు.





# గిల్ తప్పిదాలే మ్యాచ్ డ్రాకు కారణమా?..

: శ్రీలంకతో కొలంబో వేదికగా జరిగిన రెండో టెస్టు మ్యాచ్ గెలిచే అవకాశం ఉన్నప్పటికీ డ్రాగా ముగియడంపై టీమిండియా మాజీ ఆటగాడు మహమ్మద్ కైఫ్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించాడు. టెస్టు ఐదో రోజు పిచ్ స్పిన్నర్లకు ఎంతో అనుకూలించినప్పటికీ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సరైన వ్యూహాలు అమలు చేయలేకపోయాడని కైఫ్ అభిప్రాయపడ్డాడు. గిల్ ఇంకా కెప్టెన్‌గా ఫినిష్డ్ ప్రొడక్ట్ కాదని, అనుభవంతో మాత్రమే అతడి నాయకత్వ పటిమ పెరుగుతుందని వ్యాఖ్యానించాడు. మ్యాచ్‌లో బౌలర్లకు కేవలం ఒక్క ఓవర్ స్పెల్ మాత్రమే ఇచ్చి మార్చేయడం లాంటి నిర్ణయాలు బౌలర్ల లయను, ప్రత్యర్థిపై ఒత్తిడిని దెబ్బతీశాయని విమర్శించాడు.ఐదో రోజు పిచ్‌పై మంచి టర్న్ లభిస్తున్న తరుణంలో భారత జట్టు మరింత ఆక్రమణత్మకంగా ఫీల్డ్ సెట్ చేసి ఉండాల్సిందని కైఫ్ అభిప్రాయపడ్డాడు. శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లు కేవలం 3 వికెట్లు మాత్రమే తీయగలగడం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచిందని అన్నాడు. ఈ క్రమంలో మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీని కైఫ్ గుర్తు చేసుకున్నాడు. మైదానంలో వికెట్లు పడని సమయంలో విరాట్ కోహ్లీ చూపే అగ్రెషన్, ఎనర్జీ జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయని, కొలంబో టెస్టు చివరి రోజు భారత ఆటగాళ్ల బాడీ లాంగ్వేజ్‌లో ఆ కసి కనిపించలేదని పేర్కొన్నాడు.శ్రీలంక యంగ్ బ్యాటర్ సోనాల్ దినుషా రెండు ఇన్నింగ్స్‌లలోనూ సెంచరీలతో చెలరేగడంపై కైఫ్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. గాల్ టెస్టులో కూడా సెంచరీ చేసిన దినుషాపై భారత బౌలర్లు ఎలాంటి ప్రత్యేక వ్యూహం లేకుండా బరిలోకి దిగినట్లు అనిపించిందని అన్నాడు. అతడికి ఫుల్ లెంగ్త్ బంతులు వేయకుండా నిరంతరం షార్ట్ బాల్స్ వేసి పరుగులు సమర్పించుకున్నారని, పక్కా ప్లానింగ్, రీసెర్చ్ లేకపోవడం వల్లే దినుషాను ఔట్ చేయలేకపోయారని అసంతృప్తి వ్యక్తం చేశాడు.

# మిచెల్ స్టార్క్ పేరు మీద మరో వరల్డ్ రికార్డు



ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ అంతర్జాతీయ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించారు. ప్రత్యర్థి బ్యాటర్లను సున్నా పరుగుల(డక్ అవుట్)కే పెవిలియన్ పంపిన బౌలర్ల జాబితాలో ఆయన ప్రపంచంలోనే ఐదో స్థానానికి చేరుకున్నారు. బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో టెస్టులో అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో ఈ అరుదైన మైలురాయిని అధిగమించారు. మ్యాకే వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో టెస్టులో మిచెల్ స్టార్క్ అద్భుతమైన బౌలింగ్‌తో విరుచుకుపడ్డారు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 12 రన్స్ ఇచ్చి 6 వికెట్లు పడగొట్టగా, రెండో ఇన్నింగ్స్‌లో 39 రన్స్ ఇచ్చి 4 వికెట్లు తీశారు. మ్యాచ్‌లో మొత్తం 10 వికెట్లు సాధించి ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 51 రన్స్ తేడాతో విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. తొలి ఇన్నింగ్స్‌లో నజ్ముల్ హుస్సేన్ శాంతో, షాద్మాన్ ఇస్లామ్, తంజీద్ హసన్, లిటన్ దాస్‌లను సున్నాకే పెవిలియన్ పంపారు.అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సార్లు బ్యాటర్లను డక్ అవుట్ చేసిన బౌలర్ల జాబితాలో స్టార్క్ ఐదో స్థానానికి ఎగబాకారు. ఆయన ఇప్పటివరకు 302 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 150 సార్లు బ్యాటర్లను సున్నా రన్స్‌కే అవుట్ చేశారు. ఈ క్రమంలో పాకిస్తాన్ మాజీ స్ప్రింటర్ వకార్ యూనిస్ (148 సార్లు) రికార్డును దాటేశారు. ఈ జాబితాలో పాకిస్తాన్ దిగ్గజం వసీమ్ అక్రమ్ 189 సార్లతో తొలి స్థానంలో ఉండగా, గ్లెన్ మెక్‌గ్రాత్ (176), ముత్తయ్య మురళీధరన్ (159), జేమ్స్ అండర్సన్ (159) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

వైభవ్‌కు తొలి మ్యాచ్‌లోనే గట్టి దెబ్బతొలి బంతికే వికెట్ తీసే స్టార్ బౌలర్‌ఈ మ్యాచ్ మొదటి రోజునే స్టార్క్ తన మార్క్ చూపించారు. మ్యాచ్‌లోనే వేసిన తొలి బంతికే షాద్మాన్ ఇస్లామ్‌ను క్యాచ్ అవుట్ చేసి బంగ్లాదేశ్ పతనాన్ని శాసించారు. కొత్త బంతితో స్టార్క్ చూపించిన వేగం, స్వింగ్ ముందు బంగ్లాదేశ్ బ్యాటర్లు నిలబడలేకపోయారు. కేవలం 22 బంతుల వ్యవధిలోనే ఐదుగురు బ్యాటర్లను అవుట్ చేసి ఆస్ట్రేలియాకు తిరుగులేని ఆధిక్యాన్ని అందించారు.ఇది కూడా ధోని స్ఫూర్తితో ఖురాజలో సక్సెస్! ఇప్పుడు నాగర్ కర్నూల్ ఎఫ్‌డీఓగా..అరుదైన రికార్డుల వేటమిచెల్ స్టార్క్ తన కెరీర్‌లో వేగంతో పాటు ఖచ్చితమైన యార్కర్లతో ఎంతోమంది దిగ్గజ బ్యాటర్లను భయపెట్టారు. ముఖ్యంగా ఇన్నింగ్స్ లేదా మ్యాచ్ ఆరంభంలోనే వికెట్ తీసే సత్తా ఆయన సొంతం. ఈ క్రమంలోనే అశ్విన్, అండర్సన్ వంటి దిగ్గజాల రికార్డులను అధిగమిస్తూ అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక

# భగ్గుమంటున్న బంగారం, వెండి ధరలు.. తులం ఎంతో తెలుసా..?



మళ్లీ గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు భగ్గుమంటున్నాయి. రోజు రోజుకు రికార్డు స్థాయిలో పరుగులు పెడుతున్నాయి. ఇటీవల తులం బంగారం ధర రూ.1.40 లక్షల వరకు వెళ్లగా, ఇప్పుడు అమాంతంగా పెరిగిపోతున్నాయి. వెండి కూడా అదే బాటలో పయనిస్తోంది. ఇటీవల కిలో వెండి ధర రూ.1.35 లక్షల వరకు వెళ్లగా ఇప్పుడు ఇది కూడా రికార్డు స్థాయిలో పరుగులు పెడుతున్నాయి. తాజాగా ఆగస్ట్ 24న బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,63,080 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,49,490 వద్ద కొనసాగుతోంది.విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,63,080 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,49,490 వద్ద కొనసాగుతోంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,63,230 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,49,640 వద్ద కొనసాగుతోంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,63,080 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,49,490 వద్ద కొనసాగుతోంది.

చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,63,080 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,49,490 వద్ద కొనసాగుతోంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,63,080 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,49,490 వద్ద కొనసాగుతోంది.

ఇక వెండి ధర విషయానిస్తే.. హైదరాబాద్, విజయవాడ, చెన్నైలలో కిలో వెండి ధర రూ.2,69,900 వద్ద ఉండగా, ఇతర ప్రాంతాల్లో రూ.2,59,900 వద్ద ట్రేడవుతోంది. అయితే ఈ ఏడాది జనవరిలో భారతదేశంలో బంగారం ధర 10 గ్రాములకు దాదాపు రూ.1.80 లక్షల రికార్డు స్థాయికి చేరుకుంది. వెండి ధర కిలోగ్రాముకు రూ.4.25 లక్షలకు పెరిగింది.బంగారం, వెండి ధరలు ఎందుకు పెరుగుతున్నాయి?

బలహీనమైన అమెరికన్ డాలర్, అమెరికన్ ట్రెజరీ దిగుబడులలో హెచ్చుతగ్గులు, సురక్షిత పెట్టుబడులకు డిమాండ్, అమెరికన్ ద్రవ్య విధానంపై అంచనాలు విలువైన లోహాల ధరలకు మద్దతునిచ్చాయి. ఇరాన్‌పై అమెరికా విధించే అవకాశం ఉన్న ఆంక్షల నేపథ్యంలో పెరుగుతున్న చమురు ధరలు ద్రవ్యోల్బణంపై ఆందోళనలను కూడా పెంచాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అదే

# వాట్సాప్ గ్రూప్‌లో చేర్చారు.. భారీ లాభాల పేరుతో గాలం.. చివరకు రూ.2.31 కోట్లు లూటీ!



స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి భారీ లాభాలు పొందవచ్చంటూ సైబర్ నేరగాళ్లు ఓ వైద్యుడిని నమ్మించి ఏకంగా రూ.2.31 కోట్లు కాజేసిన ఘటన సైబరాబాద్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. బండ్లగూడ పీరం చెరువు ప్రాంతానికి చెందిన డాక్టర్ శ్రీనివాస్ ఈ సైబర్ మోసానికి బాధితుడయ్యారు. ఫిర్యాదు అందుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.వివరాల్లోకి వెళ్తే.. డాక్టర్ శ్రీనివాస్‌ను సైబర్ నేరగాళ్లు ముందుగా మోసపూరిత స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ వాట్సాప్ గ్రూపులో చేర్చారు. ఆ గ్రూపులో స్టాక్ మార్కెట్‌పై మంచి అవగాహన ఉన్న అనుభవజ్ఞులైన విశ్లేషకులు ఉన్నారని ఆయనను నమ్మించారు. వారి సూచనలు, సలహాల ప్రకారం పెట్టుబడులు పెడితే తక్కువ సమయంలోనే భారీగా లాభాలు పొందవచ్చని నిందితులు నమ్మబలికారు.అనంతరం ట్రేడింగ్ కోసం ప్రత్యేకమైన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని డాక్టర్‌కు సూచించారు. సైబర్ నేరగాళ్లు చెప్పిన విధంగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న బాధితుడు.. విడతల వారీగా అందులో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించారు. ఈ క్రమంలో మొత్తం రూ.2.31 కోట్లను నిందితులు సూచించిన ఖాతాల్లో పెట్టుబడిగా జమ చేసినట్లు తెలుస్తోంది.మరోవైపు.. బాధితుడి నమ్మకాన్ని మరింత పెంచేందుకు సైబర్ నేరగాళ్లు ఆ యాప్‌లో భారీగా వర్చువల్ లాభాలు వచ్చినట్లు చూపించారు. దీంతో డాక్టర్ శ్రీనివాస్ తన పెట్టుబడులపై గణనీయమైన లాభాలు వచ్చాయని భావించారు. అయితే ఆ మొత్తాన్ని తిరిగి విత్‌డ్రా చేసుకునేందుకు ప్రయత్నించగా అవకాశం లేకపోవడంతో అనుమానం వచ్చింది.తాను సైబర్ మోసానికి గురైనట్లు గుర్తించిన డాక్టర్ శ్రీనివాస్ వెంటనే సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులు ఉపయోగించిన బ్యాంకు ఖాతాలు, ఫోన్ నంబర్లు, వాట్సాప్ గ్రూపులు, యాప్‌కు సంబంధించిన వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.స్టాక్ మార్కెట్‌లో భారీ లాభాలు వస్తాయని చెప్పే గుర్తుతెలియని వ్యక్తులు, వాట్సాప్ గ్రూపులు, అనధికారిక ట్రేడింగ్ యాప్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత సంస్థ, యాప్, ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ విశ్వసనీయతను తప్పనిసరిగా పరిశీలించాలని హెచ్చరిస్తున్నారు.

# గరిష్ఠం నుంచి రూ.1,35,000 తగ్గిన వెండి ధర!

వెండి ధరలు 2026లో భారీ ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాయి. జనవరి 29న అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ఔన్స్ ధర 121 డాలర్లకు పైగా ఆల్‌టైమ్ హైని తాకింది. మన కరెన్సీలో దాదాపు రూ.4 లక్షల పైనే. ఆ తర్వాత భారీగా దిద్దుబాటు రావడంతో ఏప్రిల్ నాటికి ధరలు 70 డాలర్లకు పడిపోయాయి. ఇప్పుడు మన దేశంలో వెండి ధర కిలో రూ.2,64,900 లుగా ఉంది. ఆల్‌టైమ్ హైతో పోలిస్తే వెండి ఇంకా గణనీయంగా తక్కువ స్థాయిలోనే ఉంది. ఆల్ టైమ్ హైతో పోల్చితే దాదాపు 1,35,000 ధర తగ్గింది.ప్రస్తుతం ఎంత తగ్గింది?

ఆగస్టు 2026 చివరి నాటికి అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ధర ఔన్స్‌కు సుమారు 68--70 డాలర్ల స్థాయిలో ఉంది. అంటే జనవరి గరిష్ఠమైన 121 డాలర్లతో పోలిస్తే దాదాపు 42--44 శాతం వరకు తక్కువ. భారత మార్కెట్లో మాత్రం డాలర్-రూపాయి మారకం, దిగుమతి సుంకాలు, జీఎస్టీ, స్థానిక డిమాండ్ కారణంగా ధరల కదలిక భిన్నంగా ఉంటుంది.



ఇటీవలి రిటైల్ అంచనాల ప్రకారం 999 స్వచ్ఛత వెండి కిలో ధర సుమారు రూ.2.5 లక్షల పరిధిలో ఉంది.మళ్లీ ధర పెరిగే అవకాశాలున్నాయా?వెండికి దీర్ఘకాలంలో కొన్ని సానుకూల అంశాలు కనిపిస్తున్నాయి. సిల్వర్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం 2026లో ప్రపంచ వెండి మార్కెట్ వరుసగా ఆరో ఏడాది లోటులో ఉండే అవకాశం ఉంది. సరఫరా కంటే డిమాండ్ ఎక్కువగా ఉండటం ధరలకు మద్దతు ఇవ్వొచ్చు. అలాగే ఏఐ డేటా సెంటర్లు, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, విద్యుత్ రంగాల్లో వెండి వినియోగం కొనసాగుతోందితగ్గే అవకాశాలు కూడా ఉన్నాయా?అధిక ధరల కారణంగా ఆభరణాలు, వెండిపాత్రలు, సోలార్ రంగంలో వినియోగం తగ్గే అవకాశం ఉంది. అమెరికా వడ్డీ రేట్లు పెరిగితే లేదా డాలర్ బలపడితే వెండిపై ఒత్తిడి రావచ్చు. అందుకే స్వల్పకాలంలో మళ్లీ భారీ దిద్దుబాటు వచ్చే అవకాశాన్ని కొట్టిపారేయలేం. జేపీ మోర్గాన్ కూడా 2026లో వెండి ధరల అంచనాలను గత అంచనాల కంటే తగ్గించింది.ఇప్పుడు వెండిలో పెట్టుబడి పెట్టాలా?ప్రస్తుత స్థాయిల్లో ఒక్కసారిగా మొత్తం డబ్బును పెట్టుబడి పెట్టడం కంటే దశలవారీగా పెట్టుబడి పెట్టడం కొంత మెరుగైన విధానం. కనీసం 3--5 సంవత్సరాల కాలాన్ని లక్ష్యంగా పెట్టుకున్నవారికి వెండి ఒక డైవర్సిఫికేషన్ ఆస్తిగా ఉపయోగపడొచ్చు. అయితే వెండి బంగారం కంటే ఎక్కువగా హెచ్చుతగ్గులకు లోనవుతుంది. కాబట్టి అత్యవసర నిధులు, అప్పుల చెల్లింపుల తర్వాతే పెట్టుబడిని

## దూసుకుపోతున్న ఇరుముడి

### గ్రామీణ ప్రాంతాల్లో భారీగా టిక్కెట్ల అమ్మకం




మాస్ మహారాజా రవితేజ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతూ మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. విడుదలైనప్పటి నుంచి వరుసగా రికార్డులు సృష్టిస్తున్న ఈ చిత్రం తాజాగా ఆన్‌లైన్ టికెట్ విక్రయాల్లో సరికొత్త మైలురాయిని చేరుకుంది. ప్రముఖ టికెటింగ్ ఎ÷–లాట్‌ఫార్మ్‌లైన బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ యాప్స్ ద్వారానే 'ఇరుముడి'కి 55 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడయ్యాయి. ఒక ప్రాంతీయ చిత్రానికి ఈ స్థాయిలో టికెట్ సేల్స్ నమోదు కావడం ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.రవితేజ మాస్ అప్పీల్, ఎమోషనల్ డ్రామా, యాక్షన్ ఎపిసోడ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుండటంతో థియేటర్లలో ప్రేక్షకుల రద్దీ కొనసాగుతోంది. ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి మాస్ ప్రేక్షకుల వరకు అన్ని వర్గాల నుంచి మంచి ఆదరణ లభిస్తుండటంతో సినిమా కలెక్షన్ల పరంగా కూడా దూసుకుపోతోంది. బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'ఇరుముడి' ఇప్పుడు టికెట్ విక్రయాల్లోనూ తన సత్తా చాటుతూ కొత్త రికార్డులను లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం చిత్రానికి ఉన్న జోరు చూస్తుంటే రాబోయే రోజుల్లో మరిన్ని మైలురాళ్లు అందుకోవడం ఖాయమనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## నేడు కింగ్ 100 టైటిల్ గ్లింప్స్ విడుదలకు సిద్ధం



టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఆయన కెరీర్‌లో వందో మైలురాయిగా నిలుస్తున్న ప్రతిష్టాత్మక 'కింగ్ 100' సినిమాకు సంబంధించిన అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. యువ దర్శకుడు రా. కార్తీక్ దర్శకత్వంలో అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై ఈ చిత్రం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. నాగార్జున పుట్టినరోజు కానుకగా ఆగస్టు 29 ఉదయం 9 గంటలకు 'కింగ్ 100' సినిమాకు సంబంధించిన టైటిల్ గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఫాస్టెన్ యువర్ సీట్‌బెల్ట్స్ రేపటి నుంచి కింగ్ ఆధిపత్యం మొదలవ్వబోతోంది అంటూ చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో పంచుకున్న ఈ అనౌన్స్‌మెంట్ ప్రస్తుతం అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలను పెంచుతూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.



## 'మహిళలను ఇలా చూపిస్తారా'..

### 'టాక్సిక్'పై అన్నామలై ఫైర్

యశ్ నటించిన 'టాక్సిక్' సినిమాలో మహిళలను అతిగా లైంగికంగా చూపించారని బీజేపీ మాజీ నేత కె. అన్నామలై తీవ్రంగా విమర్శించారు. ఇలాంటి చిత్రాలకు 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్' (సీబీఎఫ్‌సీ) ఎలా అనుమతి ఇచ్చిందని ప్రశ్నించారు. సినిమాల్లో చూపించే సన్నివేశాల విషయంలో సెన్సార్ నిబంధనలను మరింత కఠినతరం చేయాలని అన్నారు.మహిళలను ఒకే కోణంలో చూపించే సినిమాలు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నామలై ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతపై సమాజంలో అవగాహన కల్పిస్తున్న సమయంలో ఇలాంటి చిత్రాలకు అనుమతి ఇవ్వడం సరికాదన్నారు. మహిళలకు సంబంధించిన అంశాలపై జరుగుతున్న కృషిని ఇలాంటి సినిమాల చిత్రీకరణ దెబ్బతీస్తుందని వ్యాఖ్యానించారు.'టాక్సిక్' విడుదలైన తొలి రోజే రూ.104 కోట్ల వసూళ్లు సాధించిందని అన్నామలై పేర్కొన్నారు. పెద్ద హీరోలు నటించిన సినిమాల విషయంలోనూ సెన్సార్ బోర్డు గట్టి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.కాగా, సినిమాపై వస్తున్న విమర్శలను హీరో యశ్ తిప్పికొట్టారు. దర్శకురాలు గీతూ మోహన్‌దాస్‌ను సమర్థించారు. ట్రైలర్ చూసి సినిమాపై అభిప్రాయానికి రావద్దని కోరారు. సినిమాలో మహిళలకు బలమైన గొంతు ఉందని చెప్పారు. అమ్మాయిలు థియేటర్లకు వెళ్లి సినిమా చూడాలని పిలుపునిచ్చారు.'టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో తెరకెక్కింది. యశ్ ద్విపాత్రాభినయం చేసిన ఈ చిత్రంలో నయనతార, తారా సుతారియా, కియారా అద్వానీ, హ్యూమా ఖురేషీ, రుక్మిణి వసంత్ కీలక పాత్రల్లో నటించారు



## శర్వానంద్ 'భోగి'లో ఐదుగురు అక్కాచెల్లెళ్లు..

### రాఖీ రోజున సర్‌ప్రైజ్ ఇచ్చిన డైరెక్టర్!

శర్వానంద్ హీరోగా దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోగి'పై ఆసక్తి మరింత పెరుగుతోంది. రాఖీ పండుగ సందర్భంగా సినిమాలో శర్వానంద్ పోషిస్తున్న గంగ పాత్రకు ఐదుగురు అక్కాచెల్లెళ్లు ఉన్నారని దర్శకుడు వెల్లడించారు.ఐదుగురు సోదరీమణులతో గంగ ఉన్న పోస్టర్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసిన సంపత్ నంది.. వారిని 'భోగి'కి ఆత్మలాంటి పాత్రలుగా అభివర్ణించారు. "ఫైవ్ సిస్టర్స్.. వన్ వరల్డ్.. వన్ హార్ట్‌బీట్" అంటూ రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.ఇటీవలే సినిమాకు మరో కొత్త పాటను రికార్డ్ చేసినట్లు సంపత్ నంది వెల్లడించారు. ఆస్కార్ అవార్డు విజేత చంద్రబోస్ సాహిత్యం, భీమ్స్ సిసిరోలియో సంగీతంతో రూపొందిన ఈ పాటను 'టైమ్‌లెస్ జెమ్'గా దర్శకుడు పేర్కొన్నారు.'భోగి' కోసం ఇప్పటికే భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. జులైలో 22 రోజుల పాటు వరుసగా క్లైమాక్స్ షూటింగ్ నిర్వహించారు. భారీ సెట్‌లో చిత్రీకరించిన ఈ సన్నివేశంలో 800 మందికి పైగా జూనియర్ ఆర్టిస్టులు పాల్గొన్నట్లు చిత్రబృందం తెలిపింది.యాక్షన్ కొరియోగ్రఫీని దిలీప్ సుబ్బరాయన్ రూపొందించారు. గంగ పాత్ర కోసం శర్వానంద్ రోజూ రెండున్నర గంటలకు పైగా మేకప్ వేసుకోవడంతో పాటు, షూటింగ్ పూర్తయ్యాక దాదాపు గంట సమయం మేకప్ తొలగించుకోవడానికి పట్టేదని సమాచారం.ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్నారు. అనుపమ.. కందుల సులోచన రాణి పాత్రలో, డింపుల్.. మందారం పాత్రలో కనిపించనున్నారు.

## 18న వస్తోన్న అనుమాన పక్షి




డిజె టిల్లు'తో సెన్సేషనల్ డెబ్యూను అందుకున్న దర్శకుడు విమల్ కృష్ణ రెండో సినిమా 'అనుమాన పక్షి'. రాగ్ మయూర్ హీరోగా ఈ సినిమాను రాజీవ్ చిలక, రాజేశ్ జగ్తియాని, హీరాచంద్ దండ్ నిర్మించారు. తొలి చిత్రం తరహాలోనే ఈ సినిమానూ యునిక్ కామెడీ ఎంటర్ టైనర్ గా విమల్ కృష్ణ తెరకెక్కించారు.తమ 'అనుమాన పక్షి' చిత్రం సెప్టెంబర్ 18న థియేటర్లలోకి రానుందని చిత్ర నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల తేదీని తెలియజేస్తూ ఓ ఆసక్తికరమైన పోస్టర్‌ను విడుదల చేశారు. సినిమా విభిన్నమైన టోన్‌తో పాటు హీరో విచిత్రమైన ఆలోచనా విధానాన్ని ఈ పోస్టర్ ప్రజెంట్ చేస్తోంది. రాగ్ మయూర్ సంప్రదాయ దుస్తుల్లో చేతిలో రైఫిల్ పట్టుకుని కనిపిస్తున్నారు. ఆయన పక్కనే ఉన్న బ్లాక్‌బోర్డుపై 'డౌట్స్ అండర్ ఇన్వెస్టిగేషన్' అనే టైటిల్‌తో జీవితం, విధి, కర్మ, దేవుడి ఎ÷–లానింగ్స్ కు సంబంధించిన ఆసక్తికరమైన ప్రశ్నలను పొందుపరిచారు. 'ఒన్ బోయ్. బిలియన్ థాట్స్, జీరో చిల్' అనే ట్యాగ్‌లైన్ ఆయన పాత్రలోని ఆలోచనా విధానాన్ని మరింత ఆసక్తికరంగా తెలియజేస్తోంది.

--------

## రేస్-4 కు అమీర్ గ్రీన్ సిగ్నల్



బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ చాలా రోజుల తర్వాత కొత్త ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ప్రముఖ యాక్షన్ ఫ్రాంచైజీ 'రేస్' నాలుగో భాగంలో ఆయన నటించనున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. 'రేస్ 4' స్క్రిప్ట్ ఆమిర్ ఖాన్‌కు బాగా నచ్చడంతో ఆయన ఈ ప్రాజెక్ట్‌ను చేయడానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ఈ చిత్రానికి దర్శకత్వం వహించే బాధ్యతలను ప్రముఖ దర్శకుడు విజయ్ కృష్ణ ఆచార్యకు అప్పగించినట్లు సమాచారం. గతంలో ఆమిర్ ఖాన్, విజయ్ కృష్ణ ఆచర్య కాంబినేషన్‌లో వచ్చిన 'ధూమ్ 3' సినిమా భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో ఈ ప్రాజెక్ట్‌ను విజయ్‌కి ఇవ్వబోతున్నట్లు సమాచారం. కాగా.. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

---------

## మిత్రుడు నారాయణరావు పార్థివదేహానికి నివాళి అర్పించిన చిరంజీవి..



రచయిత, నటుడు, తన మిత్రుడు జీవీ నారాయణరావు భౌతికకాయానికి మెగాస్టార్ చిరంజీవి నివాళులర్పించారు. ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి అంజలి ఘటించిన చిరంజీవి... అనంతరం నారాయణరావు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. తన ఆప్తమిత్రుడితో ఉన్న దశాబ్దాల సుదీర్ఘ అనుబంధాన్ని, చివరి జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు.1977 నుంచి తమ ఇద్దరి మధ్య పరిచయం ఉందని, ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందుతున్న సమయంలో నారాయణరావు తమకు సీనియర్ విద్యార్థిగా ఉండే వారని చిరంజీవి తెలిపారు. అప్పట్లోనే ఆయన తన నటనా అనుభవాలను తమతో పంచుకుంటూ ఎంతో చొరవగా ఉండేవారని చెప్పారు. ఆ తర్వాత ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఎవరి సినిమాల్లో వారు బిజీ అయిపోయామని తెలిపారు. తన కొన్ని చిత్రాల్లోనూ నారాయణరావు కీలక పాత్రలు పోషించారని గుర్తుచేశారు. ఆ తర్వాత వ్యక్తిగత, వృత్తిపరమైన బాధ్యతల వల్ల ఇద్దరి మధ్య కొంత గ్యాప్ వచ్చినట్లు పేర్కొన్నారు.

నారాయణరావుతో తనకు జరిగిన చివరి కలయిక గురించి చెబుతూ చిరంజీవి మరింత భావోద్వేగానికి గురయ్యారు. కేవలం పది రోజుల క్రితమే తాము నటించిన 'మంచుపల్లకి' చిత్రాన్ని మళ్లీ చూశానని తెలిపారు. ఆ సినిమా స్ఫూర్తితోనే ఐదుగురు కొత్తవారితో ఒక కొత్త కథను రాసుకున్నానని నారాయణరావు తనతో చెప్పారని వెల్లడించారు.



## అమ్మానాన్నల కష్టం చూశా.. అందుకే సినిమాల్లోకి : అనంతిక

'మ్యాడ్' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమై, '8 వసంతాలు' సినిమాతో యువతకు మరింత చేరువైన నటి అనంతిక సనిల్‌కుమార్. ప్రస్తుతం ఆమె నటించిన 'రోమాంచకం' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. సెప్టెంబర్ 3న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా అనంతిక తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన కుటుంబ నేపథ్యం, కెరీర్‌లో ఎదుర్కొన్న సవాళ్ల గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

చిన్నప్పటి నుంచి తనకు కళలంటే ఎంతో ఇష్టమని, ఆరో తరగతి నుంచే నృత్య ప్రదర్శనల్లో పాల్గొనేదాన్నని అనంతిక తెలిపారు. "ఒక ప్రదర్శన ఇవ్వాలంటే ఎంతో ఖర్చయ్యేది. మా కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, అమ్మానాన్నలు నన్ను ఎప్పుడూ నిరుత్సాహపరచలేదు. అప్పులు చేసి మరీ నన్ను ఈవెంట్లకు పంపించేవారు. ఆ కష్టాలను నేను ప్రత్యక్షంగా చూశాను, ఆ బాధేంటో నాకు తెలుసు. వారిని గొప్పగా చూసుకోవాలనే లక్ష్యంతోనే చిత్ర పరిశ్రమలోకి వచ్చాను" అని ఆమె వివరించారు.

కెరీర్ ప్రారంభంలో తన రూపం కారణంగా కొన్ని భారీ ప్రాజెక్టులను వదులుకోవాల్సి వచ్చిందని అనంతిక పేర్కొన్నారు. "ఫొటోలు చూసి చిన్నపిల్లలా కనిపిస్తున్నావంటూ తిరస్కరించేవారు. నా లుక్స్ వల్లే నాని గారి 'ది ప్యారడైజ్' సినిమాలో అవకాశం కోల్పోయాను. అవకాశాలు చేజారినప్పుడు బాధ కలిగినా, ఏది జరిగినా సానుకూలంగా ముందుకు సాగడమే నా నైజం. 'రోమాంచకం' తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది. మనకు రాసిపెట్టింది ఖచ్చితంగా దక్కుతుంది" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com